REGD. NO. 40 A. ఏడుప్రతి 13 నయాపైసలు 30-8-57 శుక్రవారం

జమీన్ రైతు

సంపుటి 29 ∷ మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ∷ సంచిక 35

హోసూరు రాకపోగా తిరుత్తనికి తిలోదకాలు!

పటాస్కర్ మధ్యవర్తిత్వం ఆంధ్రులకు నష్టదాయకంగానే పరిణమించింది

అధికార బలాన్ని, ప్రజాబలాన్ని వెనుకవేసుకొని మద్రాసు ముఖ్యమంత్రి ఢిల్లీ చేరుకుంటే—

బలమైన ప్రజాభిప్రాయం ఏర్పడుటకు దోహదమివ్వకుండా, రిపోర్టును అతిరహస్యంగావుంచి, పోయారు ఆంధ్రముఖ్యమంత్రి

ఆంధ్రప్రభుత్వం బళ్లారిని కోల్పోయినట్లే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హోసూరును సాధించుకోలేక పోగా ప్రస్తుతం మన రాష్ట్రంలోనే ఉన్న తిరుత్తని ఫిర్కాలోని కొన్ని గ్రామాలను అరవలకు వదలుకోవడం తథ్యమని తెలుస్తోంది. మన దక్షిణ సరిహద్దు తగాదాపై మధ్యవర్తిత్వం వహించిన ప్రస్తుత మధ్యప్రదేశ్ గవర్నరు శ్రీ హెచ్. వి. పటాస్కరు కేంద్ర ఆంతరంగిక శాఖామంత్రి శ్రీ పంత్ కి సమర్పించిన తన నివేదిక పైధోరణిలోనే ఉన్నట్లు యిక్కడ ప్రభుత్వవర్గాల ద్వారా తెలుస్తోంది.

శ్రీ పటాస్కర్ నివేదికను పదిహేను రోజుల క్రితమే, మద్రాసుప్రభుత్వంతోపాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికికూడా శ్రీ పంత్ పంపించారు. అయినా ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు తమకీ నివేదిక ఇంకా అందలేదని అది ఢిల్లీలోనే ఉందనీ ఈ పదిహేను రోజుల నుంచి చెబుతూవచ్చారు. చివరికి పార్లమెంటులో ఉభయప్రభుత్వాలకు ఈ నివేదికను పంపించామనీ, వారు దీన్ని పరిశీలిస్తున్నారని శ్రీ పంత్ గతవారం వెల్లడిచేయడంతో నిజం బయటబడింది. శ్రీ పటాస్కర్ కృషి అంతా అనధికార హోదాలోనే జరిగింది. ఆయన నివేదికను అధికారపత్రం అనడానికి వీలులేదు. అందుకని శ్రీ పంత్ దీని నకళ్ళను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కాక, సంజీవరెడ్డిగారికి పంపించారు. రాష్ట్రప్రభుత్వం కార్యాలయములో ఈ వ్యవహారానికి సంబంధించి ఒక ఫైలుగూడా లేదని ఒక ప్రభుత్వ ప్రతినిధి పత్రికా విలేకరులకు తెలియజేశారు. ఈ నివేదిక అంశాలను ప్రధాన కార్యదర్శి యింత వరకు చూడలేదట. ఈ నెల 29 తేదిన సంజీవరెడ్డిగారు ఢిల్లీవెళ్తున్నారు. ఢిల్లీలో ఆగోజునే అన్ని రాష్ట్రాల సమాచారశాఖా మంత్రులసమావేశం జరుగుతుంది. అందులో పాల్గొనడానికి వచ్చినప్పుడు తనను కలుసుకొమ్మని శ్రీ పంత్ ఆంధ్రప్రదేశ్, మద్రాసు ముఖ్యమంత్రులను ఆహ్వానించారు. అప్పుడు పటాస్కరు నివేదికను వీరు చర్చిస్తారు. ఉభయులకు అంగీకారయోగ్యమైతే (కాకతప్పనట్లే కనపడుతున్నది) దాన్ని ఒక అధికార ప్రకటనద్వారా కేంద్ర ప్రభుత్వం అమలు జరుపుతుంది. శ్రీ పటాస్కర్ సమర్థుడైన న్యాయవాది కావచ్చు.

రాష్ట్రకాంగ్రెస్ మూకీభావం!

కాని ఆయన తగాదా ప్రాంతాలను ప్రత్యక్షముగా సందర్శించలేదు. అక్కడి ప్రజలను కలుసుకోలేదు. వారి ప్రతినిధులకు కూడా ఆయన ఇంటర్వ్యూ ఇవ్వలేదు. ఒక ఆంధ్ర మద్రాసు రాజధానులకు మాత్రమే వచ్చి ఉభయప్రభుత్వాలు లేక మంత్రులు యిచ్చిన నివేదికలనుచూశారు. వారితోసంప్రదించారు. అంతే. ఇలాంటి స్థితిలో ఆయన తీర్పును, న్యాయమూర్తి తీర్పుకు ఉన్న అధికారముద్ర లేదని తెలిసికూడా, దాన్ని పాటించి తీరుతామని శ్రీ నీలంవారు గతంలో పదేపదే ప్రకటనలు, అవసరం ఉన్నా లేకపోయినా, చేశారు.

మద్రాసు ప్రభుత్వం ఈ సమస్యపైన ఎట్లాఉందో చూడండి. గత ఎన్నికలకు పూర్వం తమిళ అరసు సంఘంవారు చేస్తున్న ఆందోళన తనకు ప్రమాదకరంగా ఉందని శ్రీ కామరాజు గుర్తించి, పటాస్కర్ను మద్రాసు రప్పించుకున్నారు. అతనువాళ నివేదిక అందినతరువాత దాన్నిగూర్చి ప్రభుత్వంతో చర్చించారు. దీనితో సంబంధంవున్న అనధికార సంస్థలతో, వ్యక్తులతో సంప్రదించారు. చివరికి ప్రదేశ కాంగ్రెస్ సంఘ కార్యవర్గంలో కూడా చర్చించి అందరి అభిప్రాయాలను తీసుకొని ఢిల్లీ వెళ్తున్నారు. ఇలా తన వెనుక ప్రజాభిప్రాయ బలమూ, అధికార బలమూ ఉండగా, తన అభిప్రాయాన్ని ఖాతరు చేయకపోతే తమిళనాడులో మళ్లీ ఒక రాజకీయ క్లిష్టత సంభవమని ఆయన చెప్పకనే చెబుతారనడంలో సందేహంలేదు. ఏ కారణాలవల్లనైతేనేం పటాస్కర్ నివేదిక మనకు కనీసం న్యాయం ఉండవలసినంత అనుకూలంగా లేదని తెలిసినప్పుడు, ప్రజలకు నిజంచెప్పి, బలమైన ప్రజాభిప్రాయం రాష్ట్రంలో ఏర్పడడానికి దోహదం ఎందుకు చేయకూడదు? ప్రమాదకరమైన అతి రహస్యాన్ని దీన్నో కాపాడుకున్నట్టు ఎందుకు ప్రవర్తించాలి? "కొన్ని గ్రామాలు ఇటుఉంటేనేం, అటువుంటేనేం, దేశమంతా మనదే" అని భావించే ఉదార హృదయులు ముఖ్యమంత్రి కావచ్చుకాని, వీరి ఒడ-దుడుకుల ఫలితాలను అనుభవించవలసిన ప్రజల అభిప్రాయాలమాటేమిటి? వారినికూడా సంప్రదింపవద్దా? మన సరిహద్దు ప్రజల వాంఛలను గమనించకుండా ఏ తీర్పును అమలు జరిపినా అది ప్రజాభిప్రాయానికి విరుద్ధమే అవుతుంది. ఇలాంటి అప్రజాస్వామిక

—లోపల 12 పేజీలో

ఏకాకి శ్రీ తిమ్మారెడ్డి?

మంత్రివర్గంలో వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు ఏకాకి అయ్యారని వదంతి. ముందునుండే వారంటే సం. జీవరెడ్డివర్గంలో ముఖ్యులకు గిట్టదు. మొన్న ధాన్యంధరల విషయంలో యీ వ్యతిరేకత బయటబడింది. అశోకమెహతా కమిటీకి తిమ్మారెడ్డిగారు సమర్పించిన నివేదిక ప్రభుత్వందిగా భావించవద్దని సంజీవరెడ్డిగారు విజయవాడనుండి టెలిగ్రాం యిచ్చారట. అంతకుముందే వెంకట్రావు, పట్టాభిరామారావు, సంజీవయ్యగారలు యీ విషయమే అశోకమెహతాకు స్వయంగా చెప్పారట. ప్రభుత్వం ఆ ప్రసక్తి పెట్టుకొనప్పుడు వ్యవసాయమంత్రి యిచ్చిందే మాకు ప్రమాణంగదా అని మెహతా అన్నారటగూడా. దీనినిబట్టి మంత్రివర్గంలో తిమ్మారెడ్డిగారి స్థానం మనం అర్థంచేసుకోవచ్చు.

ராயவரபு சங்கரய்ய & ஸன்ஸ்
EXPERTS IN SILKS
ட்ரங்க் ரோட் PHONE நெல்லூர்.



(గతసంచిక తరువాయి)

గంగానది యొద్దను గుహుఁడు, సుమంత్రుఁడు నిలువఁబడి సీతారామలక్ష్మణులను దృష్టిగోచరమగునంతవఱకు చూచి దుఃఖము నుంచుకొని వచ్చుచుండఁగా వెనుకకు మఱలి శృంగిబేరపురము చేరిరి. నాలుగుదినముల తరువాత గుహుని గూఢచారులువచ్చి శ్రీరాముఁడు సురక్షితముగా గంగనుదాఁటి ఆరాత్రి భరద్వాజ మహాముని యాశ్రమమున నుండి మరునాఁడుదయము చిత్రకూట పర్వతమునకు పయనమై అచ్చట నివాస మేర్పఱచుకొనిరని ఎఱిఁగించెను. సుమంత్రుఁడు ఈ వార్త విని గుహుని యొద్ద సెలవుతీసికొని అయోధ్యకు మఱలెను. రథము అయోధ్యను సమీపించుచుండఁగా సుమంత్రుఁడు పాడుపడి కళాహీనమై నిర్మానుష్యమై యున్న నగరమును జూచి, "రాముని వియోగశోకాగ్నిచే అయోధ్య దహింపఁబడలేదు కదా?" అని చింతించెను. రథము నగర ద్వారమును దాఁటి పట్టణములోనికి ప్రవేశింపఁగానే దుఃఖార్తులైయున్న జనులు గుంపులుగుంపులుగా రథమును చుట్టివేసి "శ్రీరాముఁడేడీ? ఎచ్చట విడిచిపెట్టితివి? మా రాముఁడెట్లున్నాఁడు?" అని ప్రశ్నపరంపరలను కురిపించిరి.

సుమంత్రుఁడు వారినిఁగాంచి "పౌరులారా! శ్రీరామలక్ష్మణులు గంగానదిని దాఁటిరి. వారు పాదచారులై ఘోరారణ్యముల ప్రవేశించిరి. నన్ను మఱలిపొమ్మని ఆజ్ఞాపించిరి." అని చెప్పెను. జనులామాటవిని ఒక్కపెట్టున గొల్లున ఏడ్చి "అయ్యో! ఎంత అన్యాయము. హా రామా! యజ్ఞయాగాది క్రతువులందు, వివాహదానాది మహోత్సవములందు, ఇఁక మనకు శ్రీరాముఁడు కనఁబడఁడుగదా" యని దిగులుచెంది, తమ్ముతాము దూషించుకొనుచు, తమ పాపకర్మవలననే ఇట్టి ఘోరవిపత్తు సంభవించెనని విలపించిరి. రథము రాజవీథులఁ బోవుచుండఁగా స్త్రీలు గవాక్షముల నిలువఁబడి శూన్యరథమును జూచి "అయ్యయ్యో! రాజపుత్రులను సీతను గొనిపోయిన రథము శూన్యముగా మఱలి వచ్చుచున్నది." అని గొల్లన నేడ్చుచుండిరి. స్త్రీరోదన ధ్వనుల నాకర్ణించి సుమంత్రుఁడు దిగులుచెంది వస్త్రముచే మోముగప్పుకొని వేగమే రథమును తోలుకొని, దశరథమహారాజు అంతఃపుర ప్రాంగణమునకు చేరెను. అచ్చట రాజప్రాసాదాగ్రముల చేరిన అంతఃపురాంగనలు సుమంత్రునిఁ జూచి, "సుమంత్రుఁడు ఒంటరిగా తిరిగివచ్చుచున్నాఁడు. దుఃఖసాగరములో మునిఁగియున్న కౌసల్యతో మీ కుమారుని అరణ్యములో విడిచివచ్చితినని ఎట్లు చెప్పఁగలఁడో? పుత్రుఁడు అడవికిపోయినను బ్రతికియున్న కౌసల్య ఇప్పుడు సుమంత్రుని చూచి యెట్లు జీవింపఁగలదు?" అని పలువిధముల గుసగుసలాడుకొనుచుండిరి.

సుమంత్రుఁడు అంతఃపురాంగనల మాటలు వినుచు సిగ్గుచే క్రుంగిపోవుచు గబగబ అడుగులు వేయుచు అంతఃపురము లోనికిఁ జొచ్చి పుత్రశోకాగ్నిచే కుమిలిపోవుచున్న దశరథ మహారాజునుగాంచి నమస్కరించి శ్రీరాముఁడు చెప్పుమనిన మాటలను విన్నవించెను, ఆ మాటలనువిని దశరథమహారాజు చెదిరిన గుండెకలవాఁడై నోటమాటరాక నేలకొరిగెను. అంత కౌసల్యాసుమిత్రలు లేవనెత్తి సేదతేర్చిరి. కౌసల్య పుత్రవియోగదుఃఖమును అణఁచుకొనలేక "మహానుభావా, రాజా! ఎట్టి రాజపుత్రుఁడైనను చేయనట్టి దుర్ఘట

అంతఃపుర పరితాపము

కార్యమును చేయుచున్న శ్రీరాముని వనములలో విడిచిపెట్టివచ్చిన సుమంత్రునితో ఏల మాటాడరు? రాముని అడవులకు నన్యాయముగా వెడలఁగొట్టి ఇప్పుడు సిగ్గుపడెదరేల? మౌనము దాల్చెదరెందులకు? మీ దుస్థితికి మీరే కారకులు. మీ సత్యవాక్యపరిపాలన వలన మీరు పుణ్యమునొందఁగలరు. మీ ఈప్సితార్థము నెఱవేఱినది. కనుక మీకు శాపమునకు తావులేదు. పుత్రశోకముతో క్రుస్గిపోవలసినది నేనుమాత్రమే. నాథా! కైకేయికి వెఱచి సుమంత్రునితో పలుకుటలేదు కాఁబోలు! ఇచ్చట కైకేయిలేదు. నిర్భయముగా సుమంత్రుని శ్రీరామునిఁగూర్చి వివరములడుగుఁడు" అనుచు కౌసల్య పుత్రశోకాగ్నిచే దహింపఁబడుచు భర్త దీనావస్థను మఱచి నిష్ఠురముగా మాటాడి శ్రీరాముని తలఁచుకొని నేలపైఁబడి రోదించెను. కౌసల్య దుస్థితిని మహారాజు విశ్రాంతిపడిమూచి సుమంత్రుని దగ్గరకుపిలచి తనపుత్రునిఁగూర్చి అడిగెను. సుమంత్రుఁడు శ్రీరాముని ప్రయాణముగూర్చిన సంగతులను తెలిపి శ్రీరాముని మాటలుగా తనతో శ్రీరాముఁడు చెప్పినరీతిగా సవిస్తరముగా మహారాజునకు తెలియఁజేసెను.

సారథి మాటలువిని దశరథుఁడు దుఃఖార్తుఁడై "సుమంత్రుఁడా! నన్ను నా రాముని కడకుఁ గొనిపొమ్ము. లేక నా రామునైనను తెమ్ము. దుష్టురాలైన కైకేయి మాటలువిని మోసపోతిని. నా రాముఁడు చాలదూరము వెళ్ళియుండును. నేనే వచ్చెదను. నన్నుఁ గొనిపొమ్ము" అనుచు పుత్రులను తలఁచుకొని "హా రామా! హా లక్ష్మణా! హా సీతా! మీ వియోగ దుఃఖమును భరింపలేకున్నాను. నేను చచ్చిపోవుచున్నాను." అని దిగ్గున విలపించెను. కౌసల్య దుఃఖముతో పిచ్చి పట్టిన దానివలె నేలపై పొర్లాడుచు సుమంత్రునితో "సారథీ! నేను సీతారాములులేక క్షణమైనను బ్రతుకఁజాలను. నన్ను ఆ రథములోనే దండకారణ్యమునకుఁ గొనిపొమ్ము. నేనీ దుఃఖమును భరింపలేకున్నాను. నన్ను సీతతో చేర్చుము" అని చెప్పఁగా సుమంత్రుఁడు కౌసల్య పడుచున్న వ్యథను జూచి కన్నీరు కార్చుచు కృతాంజలియై ఆమెనూరడింప నెంచి, "దేవీ! ఊరడిల్లుము. శోకమునే వ్యాకులపడవద్దు. అజ్ఞానములో నుండు కావలదు. సీతారాములు అయోధ్యలోనుండెడి మిన్నదైన సంతోషముతో అరణ్యమున గడుపుచున్నారు. శ్రీరాముఁడు ఎట్టి చింతయు లేక హాయిగా నున్నాఁడు. లక్ష్మణుఁడు జితేంద్రియుఁడై భ్రాతృసేవా పరాయణత్వములో పరమానందమును పొందుచున్నాఁడు. సీతాదేవి ఇచ్చట అంతఃపురమున నున్నట్లే అరణ్యములోఁగూడ అవంతరమైన దిగులు భయములేక ఉల్లాసముగా నున్నది. సీత మనసూ జీవితములు శ్రీరాముని అధీనములు. శ్రీరాముఁడే ఆమెకు ప్రాణము. సర్వస్వమును. అయోధ్యలో ఉద్యాన వనములలో విహరించినట్లే అచ్చట వనములలో వనదేవతవలె విహరించుచు క్రీడించుచున్నది. ఆమె శరీరకాంతి ఏ మాత్రము క్షీణింపలేదు. ఆ జలజాక్షి మోము పూర్ణచంద్రుని పగిది తేజరిల్లుచునే యున్నది. ఆ శుభలక్షణ శ్రీరామచంద్రుని సంరక్షణలో రక్షితయై సంతోషముగా కాలము గడుపుచున్నది. ఏ దృశ్యమును గాంచినను, ఏ శబ్దమును వినినను, ఆహ్లాదముతో వానినిఁగూర్చి శ్రీరామలక్ష్మణుల నడిగి తెలిసికొనుచున్నది.

"పాదచారిణియైనను ఆమె పాదములకు పారాణి లేకున్నను తామర మొగ్గలవలె సౌరభమును కలిగియున్నవి. కాలి యందెలు లేకున్నను ఆమె నడక రెక్కలు నృత్యమాడునట్లు సవిలాసముగానున్నట్లే నాకు తోఁచినది. కావున సీతారామలక్ష్మణులఁగూర్చి ఏ మాత్రము చింతింపవలదు. వారు మహర్షులవలె సంతృప్తులై జీవించుచున్నారు. శ్రీరాముఁడు పితృవాక్య పరిపాలనము గావించి ముజ్జగముల శాశ్వత కీర్తినిఁ బడయఁగలఁడు. వారు మువ్వురు మానవ లోకమునకు ఆదర్శప్రాయులగుచున్నారు. కనుక వారినిఁగూర్చి చింతింపనేల?" అని పలుకుచున్న సుమంత్రుని ఊరడింపులకు కౌసల్య శోకమును సైరింపఁజాలక, "హా పుత్రా! హా రామా! హా నాయనా!" అని ఆక్రోశించుచునే యుండెను.

కౌసల్య పుత్రశోకమును ఏమాత్రము అడఁచుకొనలేకపోయెను. కడుపు దహించుకొని పోవుటచే నామె మనోవ్యథ పెడితుఁడై రోగార్తుఁడువలె పరుండియున్న భర్తను గాంచి మిక్కిలి కఠినోక్తులతో, "మహారాజా! దశరథమహారాజు దయార్ద్ర హృదయుఁడని, సర్వభూతములను ఆదరించువాఁడని, మృదుభాషియని త్రిలోకములలో నీ కీర్తి ప్రసిద్ధిచెందియున్నది. ఇప్పుడు అన్యాయము ఒడిగట్టుకొంటిరి. నా పుత్రుఁడు శ్రీరాముని రాజ్యవిహీనునిఁగావించి అడవులకు తోలుమఁగొట్టితిరి. అతఁడు వనవాసమును ముగించుకొని తిరిగివచ్చి భరతునిత్రోసి రాజని రాజ్యమేలునని నీవేమాత్రము చింతింపవలేదు. వ్యాఘ్రము ఇతరవ్యాఘ్రము వంపతినిన అవశిష్టములను తాఁకదు. పురుషవ్యాఘ్రమైన నా రాముఁడు ఇతరుల అధీనమైన రాజ్యమును అంగీకరింపఁడు. మీ సత్యవాక్య పరిపాలనము నెంతకెంతకదా మరి గర్వపడుము కైకేయి వరములకు ఫలము చేసితివి సంతోషముతో ముందు వెనుకల ఆలోచింపక, ఇతరుల కష్టసుఖములనేమియు విచారింపలేదు. మీరు సర్వశాస్త్ర కోవిదులు. స్త్రీకి పతియే మొదటి దిక్కు. అట్టిమీరు కైకేయిప్రాపునఁజేరి నాకు దూరమైతిరి. రెండవదిక్కు కండనెత్తు పుత్రుఁడు. అట్టి నా ప్రియపుత్రుని అడవులకు తోలుమఁగొట్టి నన్ను ఏకాకిని చేసితిరి. ఈ వృద్ధాప్యములో భర్త ఆదరములేక ఒక్కగానొక్క పుత్రుఁడు కనుపింపక అసహాయురాలనైతిని. నీ ప్రియభార్య కైకేయి, ముద్దులకుమారుఁడు భరతుఁడు సుఖముగా నుండుటయే మీకు పరమానందము" అని ఎత్తిపొడిచెను.

కర్ణకఠోరములుగానున్న కౌసల్య నిష్ఠురంపు మాటలు దశరథమహారాజును రెండింతలుగా క్షోభపెట్టెను. మిక్కిలి వ్యాకులచిత్తుఁడై "అయ్యో! మునుపెట్టి పాపకృత్యమునొనర్చితినో? ఇప్పుడిట్టి దుస్థితికి లోనైతినిఁ గదా?" అని ఆలోచింపఁగా వెనుకటికి తానొకప్పుడు శబ్దవేధి విద్యనభ్యసించి అజ్ఞానమువలన చేసిన అపచారము జ్ఞప్తికిరాఁగా పుత్రశోకమునకు ఈ వ్యధయుగూడ తోడగుటచే కలవరపడి కంపితుఁడై చేతులు జోడించి "కౌసల్యా! నన్ను కనికరింపుము. నీవు ప్రేమకొల్లదానవు. శత్రువుల ఎడల కూడ దయచూపు నీవు భర్తనైన నన్ను క్షమింపలేవా? నిన్నెల్లప్పుడు ప్రేమించుచు, గౌరవించెడి భర్త యిప్పుడు నివారింప నలవికాని దుఃఖముతో నల్లాడుచుండఁగా కఠినోక్తులతో నొప్పింపవలదు" అని దీనుఁడై వేడుకొనెను. భర్త దీనావస్థ కౌసల్య హృదయమును ద్రవింపఁజేసెను. భర్తతోఁ బూర్వ మధురస్మృతులు స్ఫురణకు వచ్చినవి. తన తప్పిదమును గ్రహించుకొని పతిపాదములపై వ్రాలి జలజలకాలుచున్న కన్నీటిచే భర్తపాదములను తడుపుచు "నాథా! శోకమున నాడిన నా దురాలాపములను మన్నింపుము. భర్తను యాచించునట్లుచేయు స్త్రీకి సర్వము హతమగును. మీరు సత్య సంధులని నేనెఱుఁగుదును. పుత్రశోకముచే నొదలు తెలియక మిమ్ము తూలనాడితిని. నాథా! శోకము సర్వనాశనమునకు కారణభూతము. శోకము ధైర్యము పోఁగొట్టును. వివేకమును నాశనము చేయును. శోకముతో సాటియగు శత్రువు ఈ ధరణిలో లేదు. హఠాత్తుగా సంభవించెడి శత్రువు తాఁకిడినైనను ఓర్వవచ్చును గాని ఈటాలున కలిగెడి దుఃఖమునుఓర్చుట అశక్యము. కావున నన్ను క్షమింపుమని వేడుకొనుచున్నాను" అని కౌసల్యచెప్పుచున్న ఓదార్పు మాటలను దశరథుని శోకము ద్విగుణీకృతమయ్యెను. శోకాక్రాంతుఁడై అట్లే ఆరేయి నిద్రించెను.

(సశేషము)

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిస్టర్డు)
పిల్లల లివర్ అండ్ స్ప్లీను వ్యాధులను నివారించును
డాక్టర్ పిల్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు-4. ఫోన్ నెం. 71334 ను.
బ్రాంచి:- 7, పొడంకపాణిలోవిల తూర్పువీధి - కుంభకోణము.
అన్ని మందులషాపులలోను దొరకును

ఈవారంలో

మన దేశం

● కాశ్మీర్‌నుండి వైదొలగకుండటానికే, కాశ్మీరులో రష్యన్ విమానాలు దిగుతున్నవన్న పాకిస్తాన్ అక్రమారోపణల ఆంతర్యం.

● కేరళ ప్రభుత్వంపై రాష్ట్రపతి ప్రకటన, కమ్యూనిజం వ్యాప్తికి దోహదమిస్తున్నదని కాంగ్రెసువర్గాల కలవరం.

● ఎగుమతులను, దిగుమతులను సమన్వయం జేసుకుంటే విదేశీమారకం కొరతగురించి ఆందోళనజెంద పనిలేదు.

● విద్యావిధానంలో మనం రష్యాను అనుకరించడం ఆత్మహత్యా సదృశంగా వుంటుంది.

● ఖర్చుల పన్నువల్ల, ఆర్జనపట్ల అనక్తి నశించి, లాభాలు, సంపదపైనపచ్చే ప్రభుత్వాదాయం తగ్గిపోయే ప్రమాదంగలదు.

పాకిస్తాన్ అక్రమారోపణలు

కాశ్మీరులో లేహ్‌వద్ద ఇంకా ఇతరచోట్ల విమానాశ్రయాలు స్థాపించ బడినట్లు, లేహ్ వద్ద విమానాశ్రయం ఢిల్లీ-మాస్కోమార్గంలో వుందనీ, రష్యన్ విమానాలు కాశ్మీర్‌లో వచ్చి దిగుతున్నవనీ, వాటి వన్నింటినీ ఎదుర్కొనడానికి ప్రభుత్వం సంసిద్ధంగా వుందంటూ, పాక్ విదేశాంగ మంత్రి శ్రీ ఫిరోజ్ ఖాన్‌నూన్ పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీలో ప్రకటనచేశారు. ఇది కేవలం అక్రమారోపణ, సత్యవిదూరమైన ఆభూతకల్పనతప్ప వేరు కాదు. ఇట్టి అక్రమారోపణలనే పదే పదే చేయడం, ఆరోపణలను యిండియా ఎప్పటికప్పుడు ఖండించడం జరుగుచున్నది. నిజంలో కాశ్మీరులో విదేశ విమాన స్థావరాలేమీలేవు సరికదా రష్యన్ స్థావరాలు అంతకు ముందే లేవు. సోవియట్ నాయకులు శ్రీ కృశ్చేవ్, బుల్గానిన్ లు 1955 లో సపరివారంగా శ్రీనగర్ వెళ్ళినప్పుడు తప్ప, రష్యన్ విమానాలు కాని, ఇతరవిమానాలుకాని కాశ్మీరులో దిగలేదనీ, లేహ్‌లో ఆపలు గ్రొత్తవిమానాశ్రయమనే దేదీ లేదనీ, ఆ యారోపణలన్నీ సత్యదూరములని శ్రీ నెహ్రూ ప్రకటించారు. మిత్రరాజ్య సమితి త్వరలో సమావేశ మవుతున్నదికనుక, కాశ్మీరునుంచి తాను వైదొలగకుండా "రష్యన్ బూచి"ని చూపి యదార్థ విషయాలను మరుగుపరచడానికి, యీ అభూతకల్పనలకు పాకిస్తాన్ పాల్పడిందని స్పష్టమౌతున్నది. అంతేకాదు, పాకిస్తాన్ అమెరికా సైనికస్థావరంగా తయారుచేయబడుతున్నదని దేశంలో తవ్వై తీవ్రవిమర్శలు బయలుదేరినప్పటినుండీ పాక్ ప్రభుత్వం యిట్టి ఆరోపణలు చేయడం పరిపాటిఅయింది.

♦ ♦ ♦

కేరళప్రభుత్వంపై రాష్ట్రపతి ప్రకటన

ఈ వారాంతంలో జరుగుతున్న ఢిల్లీ ఏ. ఐ. సి. సి. సమావేశంలో, దేశం నేడెదుర్కొంటున్న ఆర్థిక, ఆహార క్లిష్టపరిస్థితులపై చర్చలకంటే, ప్రధానంగా కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వానికి రాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాద్ యిచ్చిన సర్టిఫికేట్‌ను గురించే కాంగ్రెసు సభ్యులు చర్చించనుండడం ప్రత్యేకంగా గమనించదగిన విషయం. తిరువనంతపురంలో స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో రాష్ట్రపతి గావించిన రెండు విషయాలు ముఖ్యంగా వివాదనీయాంశములై వున్నట్లున్నవి. ఒకటి-"ప్రస్తుత సమస్యలను కేరళప్రభుత్వం వుత్సాహవంతంగా, సేవాపత్తితో పరిష్కరిస్తున్నది." రెండవ విషయం: "మనలో లోన్ని అభిప్రాయభేదాలున్నప్పటికీ, మీ రాష్ట్రంలో జరుగుతున్న యీ గొప్పపరిశోధన, యితర రాష్ట్రాలకు ఒక గుణపాఠంగా మాత్రమేకాక, మనందరి శ్రేయస్సుకోసం, దేశం మొత్తానికి సహాజీవన కార్యక్రమంగా వుపకరించగలదు." ఇంతే

—రెండవ 10వ పేజీలో



ఆంధ్రగవర్నరు శ్రీ సి. యం. త్రిపాఠి పదవీ విరమణ సందర్భమున రాజభవన్‌లో జరిగిన విందులో, గూడూరు శాసనసభ్యుడు శ్రీ పెళ్లేటి గోపాలకృష్ణారెడ్డిగారు త్రిపాఠితో "నీ మాయాంలోనే మాసోమకుల ప్రాణాలెట్టా మంజారుచేస్తారని అనుకున్నాం— అది చేయకుండానే పోతున్నావే" అని గ్రహించి నవ్వుతూ "నా జీవితమంతా యిక్కడే ఉండమంటారా ఏమిటి?" అంటూ శ్రీ గోపాలకృష్ణారెడ్డిగారిని చేయిపట్టిలాగి పీఠంపట్టి కరపట్టి చేస్తున్న దృశ్యం.

తెచ్చుకున్న నేరం వీరాంధ్ర

****

వెనుకబడిన తెలంగాణా అభివృద్ధికి ప్రత్యేకశ్రద్ధ వహించవలసి వస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి

ఉలవపాడు హైస్కూలు భవనప్రారంభోత్సవం

ఉలవపాడు వున్నత పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవం, 24 తేది, ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారిచే గావింపబడింది. శ్రీ రెడ్డిగారు పాలిస్ వందన స్వీకారంతోపాటు, హైస్కూలు విద్యార్థుల అభివందనాన్నికూడా స్వీకరించారు. తర్వాత ఏ. సి. సుబ్బారెడ్డిగారు జాతీయ పతాక ధ్వజారోహణం గావించారు.



మధ్యాహ్నం 3 గంటలమీదట హైస్కూలు భవనంలో, ప్రారంభోత్సవ సమావేశం విజయవంతంగా, వైభవంగా జరిగింది. శ్రీ నలబోతు వెంచురామానాయుడు అధ్యక్షత వహించారు. క్రీయుతులు ఏ. సి. సుబ్బారెడ్డి, భవన పరిదాత శ్రీ దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డిగారు, కలక్టరు మొహిలుల్లా ప్రభృతులు వేదికపై ఆసీనులయ్యారు. పల్లెపల్లె ప్రాంతీయ పరిజనులు తండోపతండాలుగా వచ్చి మూగారు. హైస్కూలు బాలికలు అమృత

—రెండవ 10 పేజీలో



జమీన్‌రైతు

హేవళంబి భాద్రపద శుద్ధ షష్టి
8 భాద్రపదం 1879 (30–8–1957)

ఒంగోలు ఉపఎన్నిక

ప్రకాశంపంతులుగారి మరణం వలన ఖాళీయైన ఒంగోలు శాసనసభ స్థానానికి జరిగిన ఉపఎన్నికఫలితం కాంగ్రెసుకు వ్యతిరేకంగాపరిణమించింది. స్వతంత్ర అభ్యర్థి డాక్టర్ బి. వి. యల్. నారాయణగారు పదివేల ఓట్ల మెజారిటీతో ఎన్నుకొబడ్డారు.

గతసార్లమెంటు ఎన్నికల అనంతరం జరిగిన రాష్ట్రం వుపఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులు ఎన్నికకాలేదు. విజయనగరం స్థానానికి ఆపలం కాంగ్రెస్ అభ్యర్థినే నిలుపలేదు. పోటీజేసిన పార్టీ ద్దటూరు, పత్తికొండ, ఒంగోలు స్థానాలను కోల్పోయింది.

సాధారణంగా ఉపఎన్నికలు ప్రభుత్వపార్టీపట్ల ప్రజాభిప్రాయానికి ప్రతిబింబాలుగా వుంటుంటాయి. బ్రిటన్‌వంటి దేశాలలో ఉపఎన్నిక ఫలితాలకు ఎక్కువ ప్రాధాన్యముంటుంది. ఒకటి రెండుస్థానాలు కోల్పోయినందువల్ల ప్రభుత్వానికికి ఎలాంటి ప్రమాదం లేకపోయినా, ఈ వ్యతిరేకఫలితాలను గూర్చి మాత్రం కాంగ్రెస్ అగ్రనాయకులు తీవ్రంగా పరిశీలించవలెను.

ఆరు మాసాలక్రితం జరిగిన పార్లమెంటు ఎన్నికలలో అఖండవిజయం కలిగిన కాంగ్రెస్‌కు యింత స్వల్పవ్యవధిలో యింత వ్యతిరేకత పరిబలడానికి కారణమేమిటనేది పరిశీలించదగినవిషయం. కాంగ్రెస్ ఆశయాదర్శాలు గిట్టక వ్యతిరేకత హెచ్చిందనుకోవడం పొరబాటు. ఆరు మాసాలక్రిందట నచ్చిన కాంగ్రెస్ కార్యక్రమం, యీనాడు గిట్టలేదంటే నమ్మశక్యంకాదు. ఇంతలోగా కాంగ్రెస్ కార్యక్రమంలోగాని, ప్రభుత్వ విధానాలలోగాని ప్రజావ్యతిరేకతకు గురికాదగిన అంశాలు వెలికివచ్చినట్లు కనుపించవు. అట్లనే నిన్న త్రోసివేసినప్రజలు, యీనాడు తమను కాపాడుకుంటున్నారని కమ్యూనిస్టులు భావిస్తే అంతకంటే భ్రమ వేరొకటుండదు. ఇదంతా తమ మహిమని కమ్యూనిస్టులంతపెట వాయించుకుంటున్నారంటే, యదార్థ పరిస్థితిని గుర్తించకుండా వారట్లా చేస్తున్నారని భావించడంగూడా పొరపాటుగా వుంటుంది. ఈ ఫలితాలను తమపార్టీ ప్రచారానికి కమ్యూనిస్టులు వుపయోగించుకుంటున్నారంటే–వారి ఎత్తుగడలు తెలిసిన వారికి–అది ఏమాత్రం ఆశ్చర్యంకాదు. అందువల్ల వారి ప్రచారానికి ఏమాత్రం విలువివ్వవలసిన అవసరంలేదు.

పోతే, కాంగ్రెస్ యీ స్థానాలు–ముఖ్యంగా ఒంగోలు – కోల్పోవడానికి కారణం, కాంగ్రెస్‌లోని స్పర్థలేనని చెప్పకతప్పదు. కాంగ్రెస్ వాదులలో జీర్ణించివచ్చిన శాతత్వం, అధికారంలో వున్న నాయకుల నిరంకుశత్వం, సంస్థనిర్మాణానికి దారితీస్తున్నవి. 1955 శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ వాదులలో కనుపించిన వుత్సాహము, ఐక్యత యీనాడు మచ్చుకైనా కనపడుటలేదు. 1957 పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్‌కు అద్వితీయమైన విజయం కలిగిందంటే, అది పెహారీజీలాంటి అగ్రనాయకులమీద వుండు ప్రేమాభిమానాలవల్లనేగాని, స్థానిక నాయకుల ప్రభావంవల్లగాదు.

ఇదీ లోకవృత్తం!

*** లోక సంచారి ***

మా దేశంలో రెండు గొప్ప ప్రయోగాలు జరుగుతున్నవి. మూడవది పీటికి జోడించబడింది.

ఆరెండూ ఏవంటారా? ఒకటి: సామూహిక శేష సామాజిక శేష సాముదాయిక అభివృద్ధి పథకం (కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమం.) రెండు: వ్యవసాయంలో సహకార క్షేత్రాన్ని ప్రవేశపెట్టి పెంపుచేయడం.

మూడవది: కార్ఖానాలలో వర్కర్ల పెత్తనం. మొదటిరెంటికీ గ్రామదానోద్యమం చాల సహకారి కాగలదని అంటున్నారు. ఆమాట నిజమేకాని గ్రామదానం కాని గ్రామాలలో వికాపక్షేత్రాలు బ్రుత్తగా వర్ధిల్లనవడం ఒక భ్రమైన భ్రాంతపం అవశ్యతప్పదు. ప్రకతికి ఎక్కడో ఒకచోట మొదలంటూ వుండవలెను. అది కమ్యూనిటీ డెవలప్‌మెంటు కార్యక్రమంద్వారా గానీయండి, అంతకంటే మంచిగాసుదానోద్యమం ద్వారాగానీయండి, ఎట్లయినా ఆరంభమై కొనసాగవలెను. ప్రగతికి మార్గాలనేకాలు. ఆ నేక మార్గాల పురోగమించడంద్వారానే మనం గమ్యానికి చేరుకోగలం.

ఇక మూడవ ప్రస్తావన సంగతి. ఇదిచాల ముఖ్యమైనది. విప్లవకరమైన మహత్తుగలది. వర్కర్లు, మేనేజిమెంటు స్పర్ధలో కార్ఖానాలలోవచ్చిన ఆదాయాన్ని పంచుకునే ప్రయత్నం యిక పనికిరాదనే భావంకొలదీ, స్పర్ధవలనకలిగే సంఘర్షణలు సంఘజీవనానికి మహా పరిమాదకరమనీ, ఆనర్థదాయకమనీ తెలిసిన కొలదీ, స్పర్ధవలన ఒండొరులనుపాధించుకొనే యత్నానికి స్వస్తివాచకం చదవడమైనది. ఇందుకనుగుణంగా సామాజిక చైతన్యస్థాయి హెచ్చింది గనక కేవల సమాధాన మార్గమే గాక, వర్కర్లకు పెత్తనం కలిగించే మార్గాన్ని కూడా ఆన్వేషించడమైనది.

వర్కర్లకు పెత్తనమనేది లోకంలో క్రొత్త సంగతి. సోషలిజం, కమ్యూనిజం యిత్యాదులం వచ్చినా అందులో వర్కర్లకు నిజంగా పెత్తనం ఎంత లభ్యమౌతున్నదీ ఆనేది ఒకచిక్కు ప్రశ్నగా పరిణమించింది. కాపిటలిస్టుల బదులు సోషలిస్టులు, కమ్యూనిస్టులు జాతీయం చేయబడిన (ప్రభుత్వపరమైన) పరిశ్రమలను నడిపిస్తే జరిగేదేమిటి? ఆఫీసర్లరాజ్యం. ఈ ఆఫీసర్లమీద రాజ్యాధికార్ల పెత్తనం గట్టిగా వుంటుంది. ఒక్క యుగోస్లావియాలో మాత్రం కార్ఖానాలలో వర్కర్ల పెత్తనాన్ని ప్రవేశపెట్టి యిది సోషలిజంలో నూత్నవిధానం అన్నారు.

మనదేశంలో సోషలిజం యింకారాలేదు. రావాలని మనం కోరుకుంటున్నాం. సోషలిజం రాని దేశంలో కార్మికసంఘాలద్వారా వర్కర్లు పమష్టిచేగం సాగించి, తమ హక్కులను కాపాడుకుంటారు. అటువంటి దేశంలో వర్కర్ల పెత్తనం కార్ఖానాలలో వడిస్తే, కేవలం తమ హక్కులకోసం పోరాడడమే గాక, సంఘ జీవనానికి తోడ్పడవలసివస్తుంది. ఈ బాధ్యతను తప్పించుకోడానికే కార్మిక సంఘాలు సోషలిజం రాని దేశాలలో చాలా వరకు ప్రయత్నించేవి. కాని ఇది న్యాయం కాదనే భావం క్రమేపీ వ్యాపించింది.

నిజానికి కార్ఖానా కేవలం మేనేజిమెంటుకు లేక వర్కర్లకు చెందినదిగాదు. పాలాలు, కార్ఖానాలు, తదితర దేశసంపద సమస్తం సంఘానికిచెందినది. సంఘాన్ని దిబ్బగొట్టి తాము ప్రత్యేకంగా లాభం పొందలేనప్పుడు ఆలోచన ఎవరికీ వుండరాదు. వర్కర్ల పెత్తనం కార్ఖానాలలో పాగినవాడు ఆట్టి ఆలోచన చాలవరకు తెక్కుగా వుంటుంది. పారిశ్రామిక రంగంలో ఆరోగ్యకరమైన పరిస్థితి రావచ్చును.

దేశంలో సంపత్పాలనోద్యమం ఒకపంక్తి సాగుతున్నది. ఈ వర్కర్లపెత్తనం అదొక ఉద్యమంవల్ల పెంపుకాగలదు. దీనివలన ఆ వుద్యమస్థాయినూడా హెచ్చగలదు.

యింకోగాక సోషలిజం రాకముందే వర్కర్లకు పెత్తనంవుంటే, సోషలిజం వచ్చిన తర్వాత ఆది వర్ధిల్లే అవకాశం వున్నది. దాని వలన అధికారం అర్థికరంగంలో కొంతవరకు వికేంద్రీకరింప బడుతున్నది. వర్కర్లు, పెత్తందార్లు పెత్తనంగాక కార్మికుల బాహుళ్యం మీద ఆధారపడిన రాజ్యాధికారం వుండగలదు.

ఏకే పంథ మేమాభిలాషియై పంచరిస్తేనే ఈ వర్కర్ల పెత్తనమైనా స్థిరంగా వుండగలిగేది.

శాశ్వతికంగా, ఈ వర్కర్లపెత్తనంవల్ల అనవసర సంఘర్షణలు పోయి దేశాభ్యుదయానికి రోహదం కలగవచ్చును. మన ప్రణాళికలు మరింత వేగం పథలం కావచ్చును.

* * *

టైం. టి. కె. చివరకు నిజం చెప్పేశాడు. అంతేచాలు. ప్రణాళికలలో ఏమిమార్పు ముఖ్యాంశములందు వుండడట గాని సమయ, సందర్భానుసారముగా తెగ్గింపుకొరకై పరిదిద్ద బడునట.

ఎట్లయినా ఊపని చేయకతప్పదని విషయజ్ఞులు ఎన్నడో తెలియజేసినారు. పరిణామక్రమనిరోపంగాని, మనం దానిరోపంకాదుగదా? ఒక్కరవ తెగ్గితే కొంపమునిగేదేమీలేదు.

* * *

ఆహారం ధరలకమిటీ పర్యటన పూర్తిగాక మునుపే, పారిశ్రామిక రంగంలో ధరలను ఆదుపులోవుంచే ప్రయత్నం ఒకటి ఆరంభమైనది. ఇది ఎన్నడో చేయవలసినపని. ఇది పరిమంగా సాగితేనే ఆరోగ్యకమహాకమిటీ కృషి ఫలిస్తుంది. అసలం ధరవరల కమిటీ అంటూ వేయక ఆహారధరలకమిటీ వేయడం వేసబుద్ధిగదా?

ఆదాయాలలోవలెనే ధరల విషయంలో కూడా జరుగుతున్నది. ఆన్ని ఆదాయాలను, పారిశ్రామికుల – వ్యాపారుల – ఆఫీసర్ల వ్యవసాయకుల ఆదాయాలన్నిటినీ కంట్రోల్ చేయక వ్యవసాయకుల ఆదాయాలకు పరిమితులను విధించేపరికి, భూస్వాములకు ఒక ఉద్యమం చేలిక్కింది. అది గడ్డికట్టే ఉద్యమం కాదుగాని జనాన్ని కలవరపరుస్తుంది, ఎవరికీ ఏటూ తోచకుండా చేస్తుంది. దీనివల్ల ప్రగతికి ఉపకారమా?

అట్లే ధరవరలనన్నిటినీ అదుపులోపెడితే, పారిశ్రామికుడు, వ్యవసాయకుడు ఎవడిజాగాలో వాడుంటాడు. జనాన్ని అనవసరంగాకలవరపరచే ప్రయత్నాలం కావచ్చును.

* * *

స్టీరియో తొలికి ఇప్పుడప్పుడే పోయేది లేదని అమెరికన్లంటున్నారు. ఆపలెప్పటికీ తమతోలికి అమెరికన్లురావలసినంతి ప్రమాదం సిరియాలో సంభవించలేదని సిరియా అధ్యక్షుడంటున్నాడు.

అమెరికన్ 'కుటి' సిరియాలో విఫలమైనదని మాస్కోరేడియోలో ప్రకటించారు. మాస్కోప్రచ్నాగం సాగిందని అమెరికన్లన్నారు. సిరియాలో అమెరికన్లంటే గిట్టనివారు అమెరికన్లు 'కుటి' పన్నింది నిజమేనంటారు. ఎట్లయితేనేమి రష్యాకు అనుయాయమైన పక్షానికి సిరియాసేనలో, పోలీస్ దళంలో, ప్రభుత్వంలో మంచిస్థానం దొరికింది.

అమెరికన్లపక్షం తొడ్డాక దొరికితే, రష్యన్లకు సిరియాదొరికింది. అనగా ఆరేబియాకి శాంతిలేదు. ఇక అది రావణాసురుడికాష్టమే.

ఈ యుగంలో అంతకంటే పెద్దపార్టీంతాలకి శాంతిలేదు, పీటిక్కూడినుంచి శాంతి వస్తుంది.

ఒంగోలులో కాంగ్రెస్ స్పష్టంగా రెండు వర్గాలుగా చీలిపోయింది. అధికారవర్గము; అధికారం లేనివర్గము. అధికారంలో లేనివారి సానుభూతిని, బలాన్ని వివిధంగాపైనపొంది, ఐక్యతను సాధించవలసిన అధికారవర్గం కేవలం పాక్షికంగా, నిరంకుశంగా వ్యవహరిస్తున్నది. వ్యక్తులనుగాకుండా, సంస్థకు విలువనివ్వవలసిన అవసరాన్ని గుర్తించి, తాత్కాలిక అజ్ఞాతవాసాన్ని సహించి ఆదర్శపాత్రయంగా వుండవలసిన అనధికార కాంగ్రెస్‌వర్గం నిగ్రహాన్ని కోల్పోతున్నది. ఈ యిరువర్గాలను ఆదుపులోపెట్టి, వివిధంగానైనా సామరస్యాన్ని పెంపొందించవలసిన కాంగ్రెస్ హైకమాండు చేతులు ముడుచుకొని కూర్చున్నది. వీటన్నిటి దుష్ఫలితమే, యీ ఉపఎన్నికలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పరిణమించడానికి కారణం.

ఒంగోలులో కాంగ్రెస్ అభ్యర్థి నిర్ణయంలో రాష్ట్రకాంగ్రెస్ సంఘం కేవలం హ్రస్వదృష్టితో వ్యవహరించి, తమ ముఠానుచెందిన వ్యక్తే అభ్యర్థిగావుండవలెనని పట్టుదలచూపి, ఏమాత్రం పలుకుబడిలేనివ్యక్తిని నిర్ణయించినందువల్ల, అవతలివర్గంవారు మూరంగా వుండడం, వ్యతిరేకంగా పనిచేయడం; ప్రత్యర్థి పార్టీరహితుడుగా, ప్రజాభిమానాన్ని పొందినవాడుగావడంవల్ల, కాంగ్రెస్ ఓడిపోయిందని పరిశీలకులంటున్నారు. లేకుంటే దాదాపు అందరు మంత్రులు, రాష్ట్రకాంగ్రెస్ నాయకులు చేసిన బ్రహ్మాండమైన పర్యటన విఫలం కావలసిన ప్రత్యేక పరిస్థితులు, కారణాలు కనుపించవు.

కావున యిప్పటికైనా యీ పరిస్థితులన్నింటిని సింహావలోకనం గావించి, భవిష్యత్తులోనైనా యిటువంటి తిలవంపులైన పరిస్థితులు కాంగ్రెస్‌కు కలగకుండా, రాష్ట్రంలోని కాంగ్రెస్‌వాదులలో సామరస్యం నెలకొల్పుటకు కాంగ్రెస్ హైకమాండు కట్టిపర్యత్నం చేయవలసి వున్నది. మంత్రివర్గములో, రాష్ట్రకాంగ్రెసులో అన్నివర్గాలకు ప్రాతినిధ్యముండవలెను. కాంగ్రెస్ హైకమాండు అధికారంలో వున్నవారిని సమర్థించే బలహీన విధానాన్ని వీడి, పరిస్థితులు చక్కబరచుటకు కొంతకఠినంగా వ్యవహరించవలసిన సమయం ఆసన్నమైనది. లేనియెడల కేరళ ప్రమాదం ఆంధ్రకుకూడా తప్పదేమోనన్న భీతిసందేహాలు రాజకీయవాదులలో లేకపోలేదు. అలాంటివాటికి స్థానమివ్వకుండడం రాష్ట్ర అభివృద్ధివృష్ట్యా, కాంగ్రెస్ సంస్థ శ్రేయస్సుదృష్ట్యా అవసరం.

స్టాలిన్ నిజస్వరూపం-6

యుద్ధరంగం చూడని సర్వ సైన్యాధ్యక్షుడు స్టాలిన్!

**** శ్రీ గండికోట వెంకటేశ్వర్లు ****

సోవియట్ రష్యాపై నాజీ హిట్లరు సైన్యాలు దండయాత్ర ప్రారంభించినప్పుడు, కొన్ని నెలలపాటు సోవియట్ సైన్యాలు జర్మనీచేతుల్లో దెబ్బతినడం తటస్థించింది. దీని కంతటికీ హిట్లరు నమ్మకద్రోహం, నాజీ సైన్యాల బలాధిక్యత కారణమని స్టాలిన్ జీవితచరిత్రలో పేర్కొనబడినది. తర్వాత స్టాలిన్ మేధాశక్తి, యుద్ధవ్యూహముల నిర్మాణంలో ప్రదర్శించిన నిపుణత, ధైర్య సాహసముల ఫలితంగా సోవియట్ సేనలు అంతిమ విజయమును సాధించకలిగినట్లు ప్రపంచమంతటా ప్రచారం చేయబడినది. కాని వాస్తవంలో స్టాలిన్ అవివేకము, దూర దృష్టిలేమివల్ల సోవియట్ భూమి జర్మన్ సేనల చేతుల్లో పరాభవం పొందవలసివచ్చిందని కృశ్చేవ్ వాదం.

దూరదృష్టితో, నిశితమైన మేధాశక్తితో వ్యవహారములు నడుపగలిగిన సామర్థ్యం స్టాలిన్ వద్ద శూన్యమని, పరిస్థితులు ముంచుకొని వచ్చినప్పుడు ఉక్కిరిబిక్కిరిఅయి కొన్ని నిర్ణయాలుచేయడం అతడి స్వభావమని పోలెండుకుచెందిన ఒక మాజీ కమ్యూనిష్టు నాయకుడు పేర్కొనడం ద్వేషబుద్ధితో చేసిన నిందారోపణకాదని నిరూపించబడినది. నాజీసైన్యాలు మాస్కోనగరం శివార్లలోకి ప్రవేశించేంతవరకూ స్టాలిన్ ఉదాశీనతవహించాడని, మాస్కోపై దండయాత్ర ప్రారంభం కావడంతో స్టాలిన్ నిస్పృహలోపడి 'లెనిన్ నిర్మించినదల్లా, మనం శాశ్వతంగా పోగొట్టుకున్నాం' అనే ఆవేదన, పరాజయభీతి వ్యక్తపరిచాడని కృశ్చేవ్ ఉపన్యాసం ద్వారా, వెల్లడిఅయింది. అసలు స్టాలిన్‌కు ప్రజోద్యమాలు నిర్మించడం, నడిపించడం బొత్తిగా తెలియదని, అవకాశమును ఉపయోగించుకొని డిక్టేటరుగా ప్రపంచానికి స్టాలిన్ పరిచయమైనాడని ట్రాట్స్కీ వాదం.

స్టాలిన్‌నుగూర్చి ట్రాట్స్కీ యింకా యిలా చెప్పాడు. "లెనిన్‌తో స్టాలిన్‌ను పోల్చడం అపహాస్యకరమైన విషయం. వ్యక్తి శక్తి, సామర్థ్యములు యిట్టిపోలికలకు ఆధారంగా తీసుకునేపక్షంలో, ముసోలినీ, హిట్లర్ ప్రక్కనకూడా స్టాలిన్‌కు స్థానం లభించదు. ఫాసిజం ఆశయాలు యెంతో నీచమైనవి అయినప్పటికీ, ఆ ఉద్యమ నిర్మాతలు తొలిదశనుండీ ఎంతో చొరవతో ప్రజలను ఉత్తేజపరిచి, కొత్తమార్గాల్లో నడిపించారు. స్టాలిన్ విషయంలో అట్టిదేమీ కనుపించదు."

యుద్ధరంగం చూడని సైన్యాధ్యక్షుడు!!

మాస్కోనగరంపై శత్రువుల దండయాత్ర ప్రారంభం కావడంతో స్టాలిన్ నిశ్చేష్టుడై కొన్నాళ్ళవరకు నిశ్చేష్టుడుగా వుండిపోయాడు. తర్వాత అతడి సహచరులు చెప్పిన ధైర్యం, యిచ్చినసలహాలవల్ల తిరిగి యుద్ధవ్యవహారాలు చూడసాగాడు. కాని యుద్ధరంగంలో ఏనాడూ తిరిగి చూచినదిలేదని, ఒక్కసారి మాత్రం పోరాటంముగిసి ప్రశాంతంగావున్న ఒకరోడ్డుద్వారా ప్రయాణం సాగించాడని కృశ్చేవ్ వివరణ. ఈ ఒక్క సంఘటనను ఆధారంగా తీసుకొని, స్టాలిన్ పేరోచిత ప్రవర్తన, సాహసోపేత జీవితమునుగూర్చి నవలలు, సినిమాలు, చిత్రములు రష్యాలో సృష్టించబడినవి. ఇవన్నీ అభూత కల్పనలని కృశ్చేవ్ విమర్శించాడు.

స్టాలిన్ యుద్ధతంత్రముల ఫలితమే జర్మన్ సైన్యాలు మాస్కో, స్టాలిన్‌గ్రాడ్ నగరాల వరకూ అడ్డులేకుండా ముందుకు చొచ్చుకొని వచ్చుటకు అవకాశం యిచ్చినాడని కృశ్చేవ్ పేర్కొనచేశాడు. అంతేగాక, సోవియట్ సైన్యం, సోవియట్ ప్రజలుచేసిన అఖండ త్యాగాలవల్ల, జరిపిన వీరోచిత పోరాటాల వల్ల విజయం చేకూరిందికాని స్టాలిన్ యుద్ధ తంత్రముల నిపుణతవల్ల కాదని రష్యన్ ప్రజలు గుర్తించవలెనని కృశ్చేవ్ కోరాడు.

ముందు హెచ్చరికలు

1941 సం॥ జూన్ 22 తేదీన హిట్లర్ సైన్యాలు రష్యాపై దాడి ప్రారంభించినవి. కాని స్టాలిన్ చెప్పినట్లు హఠాత్తుగా యీ దాడి జరుగలేదని, కొన్ని నెలలు ముందు నుండే హిట్లర్ యీ దండయాత్రకు సర్వ సన్నాహాలు చేస్తూవచ్చాడని, యీ విషయమునుగూర్చి బ్రిటిష్ ప్రధాని చర్చిల్, స్టాఫర్డ్ క్రిప్స్ స్టాలిన్‌కు తెలియచేశారని కృశ్చేవ్ చెప్పాడు. తర్వాత దండయాత్రకు నెలరోజులు ముందుగా బెర్లిన్‌లోని సోవియట్ మిలటరీ ఉద్యోగికూడా రెండు దఫాలు రానున్న ప్రమాదమునుగూర్చి హెచ్చరించాడు. చివరన జూన్ 18 తేదీన లండన్‌లోని రష్యా రాయబారి కార్యాలయంనుండి హెచ్చరిక వచ్చింది. కాని స్టాలిన్ వీటన్నిటిని ఖాతరుచేయ

—కొరవ 8 వ పేజీలో



కృశ్చేవ్‌చే పదభ్రష్టులు గావించబడిన రష్యన్ నాయకులు. పైవరుస: లాజర్ కగనోవిచ్, జార్జి మెలంకోవ్; క్రిందివరుస: డిమిట్రి షెపిలోవ్, వి. యం. మొలటోవ్.

పాత కబుర్లు

సి. ఐ. డి. పోలీసు మొదటిముద్ర

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య

అరవయ్యోపడి పడ్డ తరువాత పాతపెత్తనాలను నెమరుకు తెచ్చుకోవడం చాలమందికి అలాటి అలవాటు. చదువుకున్నవారు ఆత్మకథలను వ్రాసుకుంటే, తల నెరిసిన పెద్దలు పాటుగాండ్లు గ్రామంలోని ఎత్తైన రామదాసు చవికె బొంతరాతి అరుగుపైన ఆసీనులై తేరసారకాయలను నరుకుతుండడం అనుదినం జరుగుతుండే అనుభవమే.

ప్రాతకునతను పదే పదే పాఠం చేసుకోవడం ముదరుకు ప్రత్యేక పట్టుతున్నదనేందుకు ప్రబలమైన నిదర్శనమని అసలు వాండ్లు అంగీకరించకపోయినా ఇతరులు అందరు అనుకొనే మాటే. ఆచరణ అంతరించిన పిదప ఆరంభమయ్యేది అధివక్తృత్వమే అని రాజగోపాలాచార్యులవంటి వృద్ధ నాయకులకుకూడ తెలియక పోలేదు. ఎవరేమనుకున్నా మనకు మాత్రం కొంత ఆత్మసంతృప్తి అందువల్ల కలుగుతున్నదని పై నేరారోపణకు సరియైన ప్రత్యుత్తరము.

1914 లో నెల్లూరు చదువు ముగించుకొని కాలేజి విద్యకోసరం మద్రాసు చేరుకున్నాను. ఆ సంవత్సరమే ఎమ్డను షిప్ మైరెను ప్రేల్చిన ఫిరంగిగుండ్లు మద్రాసు రేవులోని కిరసనాయిలు ట్యాంకులను తగుల బెట్టి నేను కాపురముండిన యింటికి ఫర్లాంగు దూరంలో పడి బ్రహ్మాండమైన శబ్దంతో ప్రేలాయి. అగ్గలకు ఎగుస్తూ ఉండిన హొగ్గుమంటలను చూడడానికి నేనుకూడ వేలకొలది జనంతో కలిసి పరుగెత్తినాను.

మరుసటి సంవత్సరమే పుదుచ్చేరికి పోయి అరవింద ఘోషును చూడాలనే కోరిక నాకు, కొందరు నెల్లూరు స్నేహితులకు కలిగింది. ఆ కాలంలో అంపుట్రోలు వ్యగోత్రీశ్వాసులైన దేశభక్తులని, అరవవారు ఎంతటికైన పాల్పడి ఆంగ్లేయుల అడుగులకు మడుగులొత్తేవారని మాకు (మాకేకాదు విద్యార్థిలోకంలోకూడ) ఉండిన నమ్మకం. అందువల్ల పాండిచ్చేరి సి. ఐ. డి. పోలీసులకు చిక్కకుండా ఉండేటందుకు అందరం తలకు కన్నయ్యశెట్టి కంపెనీ టోపీని, మొలకు దక్షిణాదివారి అడ్డకట్టును ధరించాము. రాత్రిబండికి మద్రాసులో బయలుదేరి తెల్లవారేసరికి గమ్యస్థానానికి చేరుకున్నాము. అక్కడయను బావి వద్ద స్నానాలుచేసి అమృతవిలాస్‌లో ఇడ్లీలుతిని, పుదుచ్చేరి వీధుల్లో తమలపాకురసాన్ని విస్తారంగా వెదజల్లుతూ ప్రయాణం సాగించాము. పోయింది అరవిందఘోషు గారిని చూడడానికి, వీలైతే మాట్లాడి మన తెలుగువారు చూపలేని ప్రతిభను వారికి వినిపించడానికి. కాని ఘోషుగారియిల్లు కనుక్కోవడం ఎట్లా? ఎవరిని అడుగవలెను? అడిగినందువల్ల గుట్టు బయలుపడితే తప్పించుకోవడం ఎట్లా? అనే సందేహాలు మధ్యాహ్నంవరకు బాధించాయి. మాలో మల్లవరపు వరాలరావుగారికి ప్రవీణ సంశయంగానే కనపడేది.

పుదుచ్చేరిలో మమ్ములను ఎవరూ పలకరించలేదు. నేను పలకరించవలెనుకున్న వారు

—కొరవ 8 వ పేజీలో

'ప్రభ' కుట్టు మిషన్లు



తృప్తికరముగ పనిచేయుచు చాలాకాలము మనుచున్నవి.

రెండుసంవత్సరములవరకు గ్యారంటీ కంపెనీవారు చేయుదురు. ఉత్తర దేశంలో ఇదే గట్టిదని పేరుపొందినది. ఈ మిషన్లలో 21 జపాన్ పార్టులు బిగింపబడియున్నవి

టైలర్‌మాడల్ రూ. 240/- లు
ఫ్యామిలీమాడల్ 220/-

మాడరన్ టైలరింగ్ ట్రస్ హౌస్
యమునాబిల్డింగ్ — నెల్లూరు

స్పేర్ పార్టులు గూడ దొరకును.

నెల్లూరు వచ్చిపోతూ...

విమర్శకుడు

శ్రీ గోపాలరెడ్డిగారు

ఆత్మకూరు శ్రీ గోపాలరెడ్డిగారు గూడూరు కార్యకర్తలకూడా చర్చించుటకు 3 వేళ ఎన్నికలలో హైదరాబాదు వెళ్ళి గూడూరు వచ్చినారు. ఆకారీ కినుకరి యూనియన్ల్ లైక్ ఛానల్ 1) గోదుంపకాల చాయాచిత్రాలు చూడాలి వారిలో పాల్గొనే గూడూరుకు చేరు కాయి.

3 వేళ పాయంకాలం శ్రీ గోపాల రెడ్డిగారి గూడూరు మునిసిపాలిటీ హాల్ కార్యాలయంలో. 6 వేళ ప్రదర్శనం హైదరాబాదులో కిగోపాలరెడ్డి పెంటయ్యా హాలుకు హైదరాబాదు మాత్ర భవనము ఎవ మంత్రిగారు ప్రారంభోత్సవం జరిపి, హైదరాబాదు గురుపాటివారి పెండ్లిలో పాల్గొనుదురు. 6 వేళ పాయంత్రం గంవ బరం బోడ్డు హైస్కూలు భవనముల ఫొటోగ్రాఫ్ తీయడం జరిగింది.

ఆప్రకారంయిత కార్యక్రమం యింకా అందలేదు.

శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు

స్థానిక స్వపరిపాలన శాఖామాత్యులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు రేపు (31 వేళ) ఎన్నికలలో మద్దతుపుండి వెళ్ళుచు వస్తున్నారు.

ఆ నిమిత్తం పాయంకాలం 6 గంటలకు గవర్నరుపేట పంచాయితీ కార్యాలయ మాత్ర భవనములకు ప్రారంభోత్సవం జరుగును. ఆ రాత్రి మెయిల్‌లో బయలు దేరి హైదరాబాదు వెళ్ళుచున్నారు.

రాజకీయ బాధితులు: జిల్లాకాంగ్రెసు తీర్మానము

తా॥ 24 వేళ జిల్లా కాంగ్రెసు కార్యకర్తల, నెల్లూరులో శ్రీ పూనుటంకి రామకృష్ణయ్యగారి అధ్యక్షతన సమావేశమై, కాంగ్రెసు పాలన విమర్శనలో ప్రవర్తనలకు గురించి, మంత్రి కాంగ్రెసు సభుల విద్యాసమితులందరి భవిష్యత్తులను, రాజకీయ బాధితుల భూముల మంజూరు విషయములను చర్చించబడినది.

కాంగ్రెసు, PWP, కమ్యూనిస్టు కాంగ్రెసు పంథాలు రిత్యా సమిష్ట కాంగ్రెసు పంథాలు రిత్యా సమిష్ట కాంగ్రెసు పంథాలు రిత్యా సమిష్ట

నెల్లూరు సబ్‌జడ్జి కోర్టులో

S. C. S. No. 125 of 1957.

మస్కాన బాలసుబ్రహ్మణ్యప్రసాదు —వాది.
(2) ములుమూడి కృష్ణమూర్తి వగైరా —ప్రతివాదులు.

యీ దావా 2-వ ప్రతివాదికి నోటీసుగా 14-9-57 తేదికి వాయిదా వేయబడియున్నది. ఆరోజు పగలు 10 గం||కు అతను పై కోర్టుకు హాజరుకాని యెడల దావా ఆతని పరోక్షములో తీర్మానించబడును.

—మేనకూరు మోహనరామరెడ్డి,
వాది అడ్వొకేటు

ఒంగోలు సబ్‌జడ్జి కోర్టులో

O. P. No. 26 of 1957.

కొల్లిపర (మూరేపల్లి) సోమసుందరం—పిటిషనరు
కొల్లిపర (మూరేపల్లి) కాంతిమ్మ – రెస్పాండెంటు

నోటీసు:- పిటిషనరు, రెస్పాండెంటుతో తనకుగల వివాహసంబంధం రద్దుజేసి విడాకుల కోరకు పై నెంబర్ను పిటిషన్ దాఖలు చేసుకొన్నందుకు రెస్పాండెంటు 13-9-57 తేది పగలు 10 గం||కు పై కోర్టుకు హాజరై తమకుగల ఆక్షేపణలు తెలుపుకోవలయును.

—వై. శ్రీధరరావు - పిటిషనరుఅడ్వొకేటు.

గూడూరు డి|| ము|| కోర్టులో

O. S. 280 of 54. E. P. 78 of 57.

మంచు వెంకటసుబ్బానాయుడు —వాది.
(1) మంచు మహాలక్ష్మమ్మ
(2) మంచు చంద్రప్పనాయుడు } ప్రతివాదులు.

యీ నెంబరున వాది తాలూకు షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని సదరు కోర్టు ఆవరణములో 2-9-57 తేదిన వేలము జరుపబడును.

షెడ్యూలు:- నెల్లూరు డి. ర. రాపూరు తాలూకా చిట్టేపల్లిగ్రామంలో వాదికి హక్కు అనుభవంగల పట్టా నె 336 రు కోరుమాగాణి
సర్వే 134/2-బి, యె 0-8 ట్లు శిస్తు 0-8-0
సర్వే 134/3-బి, యె 0-9 ట్లు శిస్తు 0-9-0
—కుల్లు:- యె 0-17 ట్లు. శిస్తు 1-1-0
సర్కారువెల రూ. 100/- లు.

—వై. రామారావు - అడ్వొకేటు.

కాకినాడ ప్రిన్సిపల్ డి||ము|| కోర్టులో

O. S. 250 of 55. E. P. 227 of 56.

శ్రీ దంతులూరి వెంకటేశ్వరరాజుగారు —వాది – D. H.
భాగ్గవరపు రామకృష్ణారావుగారు వగైరా —ప్రతివాదులు - J. Ds.

యీ నెంబరులో ప్రతివాద్లు J. Ds. తా|| యీ దిగువ నుదహరించిన స్థిరాస్థిని యీ నెంబరుబాకీ 6-9-57 తేది పగలు 11 గం||కు పై కోర్టువారియెదుట వేలము వేయబడును.

షెడ్యూలు:- తూర్పు గోదావరిజిల్లా కాకినాడ తా|| కాకినాడ రిజిస్ట్రారులోచేరిన కాకినాడ టవునులో చిట్టూరివారివీధిలో మునిసిపల్ అసెస్మెంటు నె 7/2910 రు, డోరు నె 28-7-29 రు గల ప్రతివాద్లు తా|| మేడ భవంతి & ఖాళీస్థలంకు హద్దులు - కొల్తలు:- [తూ] చిట్టూరి వెంకటాద్రిరాజుగారు వగైరాలు యిల్లు రమారమి గ. 16 లు [ద] రోడ్డు రమారమి గ. 12 లు [ప] కిటవర్తి సూర్యారావుగారి మేడ రమారమి గ. 16 లు [ఉ] పలు సూరివారి యిల్లు రమారమి గ. 12 లు. సదరు హద్దులమధ్యనున్నమైన స్థలము. అందులోని మేడ భవంతిన్ని అందుకు యీవత్తు కట్టడములు, నానావిధ ఫలవృక్షములు మామూలు మార్గములు, యీజిమెంటు హక్కులు, తలుపులు, ద్వారబంధములు, కిటికీలు, అడమార్లు సహా వేలం అవును. సర్కారుపాట రూ. 6000/- లు వంచి వేలము వేయబడును.

— పి. తిరువెంగళాచార్యులు-అడ్వొకేటు.

స్టాలిన్ నిజస్వరూపం

(5 వ పేజీ కొరవ)

పోవడం స్టాలిన్‌లో దూరదృష్టిలేమిని నిరూపిస్తున్నదన్నాడు కృశ్చేవ్. యుద్ధంప్రారంభమైన పిమ్మట టాంకులు, విమానాలు, తగినన్ని లేక, రష్యాసైన్యాలు దెబ్బతినడంగాక, స్వదేశరక్షణ నిమిత్తం ముందుకొచ్చిన ప్రజలకు అవసరమైన తుపాకులుకూడా యివ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం వుండిపోయింది. రక్షణశ్రేణులు నిర్మించడానికికూడా స్టాలిన్ అనుమతించలేదని, జర్మన్–రష్యాసైన్యాలమధ్య పోరు జరుగుతున్నప్పటికీ స్టాలిన్ మాస్కోంగా చేతులుముడుచుకొని కూర్చొని, ఇదంతా క్రమశిక్షణలేని కొందరు జర్మన్ సైనికుల ప్రవర్తనేకాని, నిజంగా యుద్ధప్రమాదంలేదని రష్యను ప్రతీకారానికి పూనుకుంటే అది జర్మన్లు యుద్ధం ప్రారంభించుటకు కారణమౌతుందని స్టాలిన్ నమ్ముతూ వచ్చినట్లు, కృశ్చేవ్ పేర్కొన్నాడు. ఈ విధమైన అవకతవకలవల్ల వేలాది రష్యన్ సైనికులు పసునపోవడం, కొన్నిప్రాంతాలు జర్మన్లస్వాధీనంకావడం జరిగిందని, దీనికంతా స్టాలిన్ కారణమని 20-వ మహాసభలో వివరించబడింది.

ఖార్కోవ్ పోరాటంలో అపజయానికి కారణం

ఖార్కోవ్ ప్రాంతంలో యుద్ధంజరుగుతున్న సమయంలో జరిగిన ఒక సంఘటనను కృశ్చేవ్ వివరిస్తూ, దీనివల్ల స్టాలిన్ యుద్ధతంత్రముల నిపుణత ఏమిటో గ్రహించమని కోరాడు.

ఖార్కోవ్‌ను చుట్టుముట్టడానికి బయలుదేరిన రష్యాసేనలకు విషమపరిస్థితి యెదురైంది. వ్యూహంలో మార్పుచేయకపోతే రష్యాసేనలు శత్రువుల చేతుల్లో నలిగిపోతవని కృశ్చేవ్, యితర మిలటరీ ఉద్యోగులు గ్రహించారు. మాస్కోలోవున్న స్టాలిన్‌కు ఫోనుద్వారా విషయంచెప్పి, మార్పుకు అనుమతికోరారు. 'వాసిలీవ్ స్కీ' జవాబు చెపుతూ, స్టాలిన్ యింతకుముందే అన్నీ ప్లానులు సిద్ధంచేశాడని, వాటిని మార్చడం లాభంలేదని అన్నాడు.

తర్వాత కృశ్చేవ్ స్టాలిన్ బంగళాకు ఫోనుచేసాడుమళ్ళీ. స్టాలిన్ 'మెలంకోవ్‌తో మాట్లాడు' అని మాత్రం జవాబుయిచ్చాడు. స్టాలిన్‌తో స్వయంగా మాట్లాడవలసివున్నది- అని కృశ్చేవ్ మెలంకోవ్‌తో మొరపెట్టుకున్నాడు. కాని స్టాలిన్ పలకలేదు. చివరకు 'లోగడ నిర్ణయించినట్లే వ్యవహారములు యథాతథంగా సాగనివ్వండి' అన్నాడు స్టాలిన్. మార్పుకు అవకాశం లేకపోయింది. జర్మన్లు రష్యన్ సేనలను చుట్టుముట్టి హతమార్చారు. స్టాలిన్ యుద్ధ వ్యూహముల ప్రతిభ ఫలితం యిదంతా – అని కృశ్చేవ్ చెప్పడంతో మహాసభ ప్రతినిధుల్లో తీవ్ర సంచలనం కలిగింది.

యుద్ధం ముగిసినపిమ్మట జరిగిన ఒక పొలిట్ బ్యూరో సమావేశంలో 'మికోయన్' యీ విషాద సంఘటనను గుర్తుకుతెస్తూ, కృశ్చేవ్ వాదం వినివుంటే ఖార్కోవ్ యుద్ధంలో రష్యన్ సైన్యాలకు పట్టిన దుర్గతి తప్పిపోయి ఉండేదని అన్నాడు. స్టాలిన్ తోక తొక్కిన త్రాచువలె లేచాడట. ఈ దృశ్యాన్నిగూర్చి కృశ్చేవ్ యిలా అన్నాడు. "పాపం–స్టాలిన్ తను తప్పుచేసినట్లు యెలా ఒప్పుకోవడం? ఏమైనప్పటికీ ఆయన మేధావి ఒప్పులుగాక తప్పులు చేయడం సాధ్యమా! ఎవరైనా పొరపాటు పడవచ్చు, కాని స్టాలిన్ తను పొరపాట్లు చేసినట్లు యెన్నడూ భావించేవాడు కాడు. తాను చేసినదల్లా ఒప్పు తప్పేలేని అతిది మూర్తి!! స్టాలిన్ చేసిన పొరపాట్లు స్వల్పమైనవికావు, తక్కువకూడా కాదు. సిద్ధాంత సంబంధమైనవాటిలోనే కాదు - ఆచరణ పద్ధతుల్లోకూడా అనేక పొరపాట్లు చేశాడు. కాని విచిత్రమేమిటంటే ఒక్కపొరపాటు చేసినట్లు అయినా యితరులతో అంగీకరించేవాడు కాడు. యుద్ధకాలంలో చిట్టచివరకు స్టాలిన్ తన మూర్ఖపు ఆలోచనలు వినవాడలేదు?. కాని పోనుపోను యుద్ధరంగములోని సైనికోద్యోగులు తమ అనుభవాలను బట్టి వ్యూహములుమార్చుకుంటూ, పోరాటంసాగించడంవల్లనే శత్రువుల బారినుండి సోవియట్ దేశం కాపాడబడినట్లు కృశ్చేవ్ ఘంటాపథంగా చెప్పడం గమనించతగిన విషయం.

(సశేషము.)

సి. ఐ. డి. పోలిస్

(5వ పేజీ కొరవ)

మాకు తటస్థపడనూలేదు. మిట్టమధ్యాహ్నానికి పెద్దపెద్ద లోగిళ్లన్నీ మా కండ్లల్లో పడినాయి. కాని అరవిందఘోషు గారు మాత్రం మా కంట్లోపడలేదు. విసుగుపుట్టి బసచేరుకుందామనుకొంటూ వుండగా ఒక ముద్రణాలయము మాకుఎదురైంది. పొడుగైన వయస్సు చెల్లిన మనిషి, కోటుతొడుక్కొని అడ్డకట్టు కాలికి బందాలు పడేటట్టు బిగించి విభూతిపెట్టుకొని వాకిట్లో నిలువబడి ఉండినాడు. అచ్చుఆఫీసుల్లో ఉండేవాళ్లు అప్పటమైన దేశభక్తులను కోవడం మాకు ఉండిన ఆనాటి పిచ్చినమ్మకాలలో ఒకటి. సదాశివరావు, ఆమంచర్ల సుబ్రహ్మణ్యం, నేను ఒక్కసారి ఆ మనిషిని పారజూచాము. విభూతిరేఖలు సుబ్రహ్మణ్యాన్ని ఆకర్షించాయి. వాలిపోతుండిన వయసు ప్రొద్దు సదాశివరావుకు నమ్మబలికింది. అచ్చుఆఫీసు నా సంశయాన్ని నివారించింది. చాయగావెళ్లి "అరవిందఘోషుగారి యిల్లు ఎక్కడనో చూపెంచండి" అని ఆతురతగా అడిగాము. వెంబడిరాండి చూపిస్తానని ఆ పెద్దమనిషి బదులుచెప్పి ముందుకు నడిచాడు. పావుగంటలో ఒక పెద్దఆఫీసును చేరుకున్నాము. మమ్మలను ముంగిట్లో మరోకరికి అప్పజెప్పి ఆ పెద్దమనిషి లోనికిపోయినాడు. మరికొంత సేపటికి మాకు దర్శనమిచ్చింది అరవిందఘోషు కాదు; పోలీసు స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టరుగారు. మేము దేశభక్తుడని భ్రమించిన వ్యక్తి చేరుదుస్తు సి. ఐ. డి. పోలీసు.

మా చేతిముద్రలను వెంటనే తీసుకున్నారు. అవతలి ప్రయాణము పక్కనున్న లాకప్ లోనికని నిశ్చయించుకున్నాము. మమ్మలను అడిగిన ప్రశ్నలకంతా దాచుకోకుండ సమాధానాలు చెప్పాము. ఒక ఘంటసేపు కోటికి స్తంభానికిలాగి నచ్చినదారికే పొమ్మన్నారు.

నేనుమాత్రం కొంచెం ధైర్యం తెచ్చుకొని "మీరడిగినదంతా చెప్పాముకదా, కాస్త మేము అడిగేదికూడ చూపించకూడదా" అని అడిగాను. పోలీసు అధికార్లు మొఖాలు చూచుకొని ఒక బంట్రోతునిచ్చి ఘోషుగారి యింటిని దూరంగా నిలబడి చూపించి అదృశ్యమైనారు. ఓపికతో ఒక ఘంటసేపు జాగారంచేస్తూ మేడపైకి క్రిందికి నడుస్తుండే బెంగాలీల నిడుపైన చొక్కాల కూచికోనలను చూస్తూ, వారు విధివిలాసంతేకుండ మామీదికి విడుస్తుండే సిగరెట్ పొగలను విధిలేక ఆఘ్రాణిస్తూ మధ్యమధ్య ఎవరోఒక బెంగాలీయువకుడి అపభ్రంశపు ఇంగ్లీషు ఉచ్చారణను సహిస్తూ, ఆంధ్రులను తలదన్నే ప్రగల్భాలను ఆయనవల్లనని తలలాపుతూ కుర్చీల మీద కూలబడ్డాము.

కొంతసేపటికి అరవిందులు క్రిందికివచ్చారని వారిలో వారనుకున్నారు. మేము చర్యలను కట్టిపెట్టి ఏకాగ్రధ్యానంతో మేడమెట్లవంకకు మా మెడలను సాగించాము. "ఆయనగో పోతున్నారని" కిస్సులలో ఒకరు వ్రేలుపెట్టి చూపారు. థోవతికట్టుకొని వెంట్రుకలు వీపుపైన వ్రేలాడుతుండే సన్నని ఎరుపుధావళవ్యక్తి మెట్లెక్కిపోతుండినారు. మాకు కనుపడింది అరవిందుని వెనుకభాగమే. అదేపదివేలని సంతోషిస్తూ బసకు తిరుగుముఖం పెట్టాము. నాడు ప్రారంభమైన సి. ఐ. డి. ల పోరు 1946 ఆగస్టు ఆఖరువరకు వదలలేదు.

శివారెడ్డి పద్యాలు

వి. ఆర్. కాలేజియూనియన్

కమ్యూనిస్టుపార్టీ కబలించివేసింది
కొండుసీట్లు, కదుపు మండిపోయి
గోర్కె గిల్లుకుంటు కూర్చొంది విద్యార్థి
కాంగిరేసు చప్పుకమసలుండి.

మోదేగుంటరోడ్డు

సగము గవరమెంటు, సగమేమొ దేవళ్ళ
రామిరెడ్డి, మాచిరాండిపోయ్యె
మోదేగుంటరోడ్డు ముదివర్తిరాటుండి
పాలగమ్మ, నాపపల్లెబులిసె.

పట్టుబట్టియిచ్చె ప్రతిచోట పెద్దోళ్ళు
మాల్యమిచ్చి కాస్త ముందుకొస్తె
పల్లెటూళ్ళు స్వర్గ పట్నంలా శోభిలను
ఖర్మ డబ్బుతాక్క కరస్పదేమొ.

కారు

ఇంతపెద్దకారు యెంతిచ్చి కొన్నాడో
శెట్టి గోపలయ్య! చెప్పలేము.
పెద్దపొట్ట, పీపపెట్రోలు దిగద్రిమ్మింగి
యదురుబెడితె తెవట్టు, యౌర 'బ్యూకు'!

ముదివర్తి యాసుపత్రి

ఎంతగొప్పత్యాగమేందండి! యెవరండి
పంటకాపు, రైతె యింటిపేరు?
దేవిరెడ్డి, నామధేయమ్ము రమణారెడ్డి
పాడుకోర్వ నాసుపత్రి, వహ్వా!

కావలి పంచాయితి

కంకె కొడవలోళ్లు కంగారుపడుత్రాడు
అసలు కాంగ్రెసోడు రైపరెడ్డి
మధ్యరకముకైతు యధ్యక్షుడయ్యాడ?
రైతె కాఫీగిఫీ యనుకోలేరు!

అప్పల యాంజనేయులు

అప్పలాంజనేలు యౌదార్య సంపత్తి
గొప్పదంచు నెవరో చెప్పినారు,
కల్లొ, నిజమొ నేను కళ్ళారజూసొచ్చి
మంచిచెడ్డ పిదప మనవిజేస్త.



గూడూరు వార్తలు

★ ★ మా విలేకరి ★ ★ ★

గూడూరు - రేణిగుంటలమధ్య పెద్ద రైలుమార్గము

గూడూరు—రేణిగుంటల బ్రాడ్ గేజి మార్గానికి ఈ నెల 23 తేది సాయంత్రం లాంఛనప్రాయంగా ప్రారంభోత్సవం రేణిగుంటలో జరిగినప్పటికి అసలు ప్రారంభ కార్యక్రమమంతా గూడూరులోనే జరిగింది. 23 తేది తెల్లవారేటప్పటికి దక్షిణరైల్వే వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికార్లు, మదరాసు నుండి అన్ని పత్రికలకు చెందిన షుమారు 20 మంది ప్రతినిధులు, కొందరు రైల్వే సలహా సంఘాల సభ్యులు, ఇతర ప్రత్యేకాహ్వానితు లందరు గూడూరుకు చేరుకున్నారు. 22 వ తేది సాయంత్రం గూడూరునుండి బయలుదేరిన ఆఖరు చిన్నబండి ఇంజనుకు "గూడూరుకు శలవు" అనే బోర్డును తగిలించుకొని వెళ్ళిపోయింది. వెంటనే అదేరాత్రి ఈ 52 మైళ్ళ పొడుగున అన్ని స్టేషన్లలోను, ఇతరముఖ్యమైన చోట్ల, లైన్లలో సిద్ధముగాయుండిన ప్రత్యేక ఇంజనీరింగు సిబ్బంది, అచ్చటచ్చటాజాయింట్లు చేయవలసిన పాయింట్లన్నిటిని పెద్దలైనులో జతపరిచారు. ఆదేరాత్రి షుమారు 8½ గంటలకు పెద్దలైనుమీద బండి నడుపుటను స్థానికాధికారులు పరిశీలించి తృప్తి చెందుటకుగా గూడూరునుండి ఎక్కువ తూనికగల పెద్ద యింజనుతో ఎక్కువ బరువుగల మట్టిబండిని నడిపించారు. 23 తేది ఉదయమయ్యేసరికి గూడూరు స్టేషనును తోరణాలతోను, జండాలతోను చక్కగా అలంకరించారు. సరిగా ఉదయం 6½ గంటలకు బెంగుళూరులోని గవర్నమెంటు రైల్వే ఇన్ స్పెక్టరు, దక్షిణ రైల్వే ఇంజనీరింగ్, ఆపరేటింగ్ శాఖల ఉన్నతాధికార్ల సమక్షంలో వేదోక్తంగా నూతన రైల్వే మార్గానికి పూజ జరిగిన వెంటనే, గూడూరునుండి పై అధికార్లతో గూడిన ప్రత్యేక రైలు బయలుదేరి తనిఖీ చేసుకుంటూ రేణిగుంటకు వెళ్ళిపోయి, ఈ లైనుమీద ఇక బండ్లు నడుపవచ్చునని యోగ్యతా పత్రాన్ని అందజేశారు. అప్పటివరకు, జనరల్ మేనేజరు శ్రీ టి. ఏ. జోసెఫ్, విజయవాడ విభాగానికి చెందిన రైల్వే అధికార్లు, ఇతర ఆహ్వానితులంతా గూడూరులో తయారుగా యుండినారు. వీరందరిని,వీరుగాక తిరుపతికి పోవలసియుండిన షుమారు 300 మంది దూరప్రయాణీకులను ఎక్కించుకొని ఒక ప్రత్యేకరైలు మధ్యాహ్నం 1–5 నిముషాలకు, చక్కగా అలంకరించ బడిన అర్చికిందుగా గూడూరుస్టేషనునుండి బయలుదేరి రేణిగుంటకు ప్రయాణం సాగించింది. యీ వుత్సవాన్ని చూడవచ్చిన జనం హర్షధ్వానాలు చేయగా ఈ ప్రథమ ప్రయాణీకుల రైలు గూడూరునుండియే వెళ్లింది. తిరుగా రేణిగుంటనుండి సాయంకాలం ఒక ప్రత్యేక రైలునుమాత్రమే నడిపించారు. 24వ తేదీనుండి అటువాలును, ఇటువాలును రైళ్ళను నడిపిస్తున్నారు.

22 తేది సాయంత్రం ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఈ విషయమై గూడూరులో ప్రస్తావిస్తూ, తిరుపతి యాత్రీకుల సౌకర్యార్థం విజయవాడ రేణిగుంటల మధ్య తరాసరి రైళ్లునడుపుటకు అవకాశం ఏర్పడినదనియు, ఈ బ్రాడ్ గేజి మార్గాన్ని తిరుపతివరకు పొడిగించేవిషయమై రైల్వేశాఖవారు పరిశీలించాలని సూచించారు.

* * *

పరిశ్రమలశాఖ డైరెక్టరు సంచారం

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పరిశ్రమలశాఖ డైరెక్టరు శ్రీ కె. ఐ. విద్యాసాగర్ గారు, జాయింటు డైరెక్టరు శ్రీ ఏ. యస్. రాజు, పరిశ్రమల యింజనీయర్ శ్రీ కె. రామమూర్తిగార్లతో ఈ నెల 23వ తేది రాత్రి గూడూరుకు వచ్చారు. 24వ తేది ఉదయం గూడూరులోని ప్రభుత్వ గాజు, పింగాణి ఫ్యాక్టరీలను ఆందుకు సంబంధించిన ఇన్ స్టిట్యూటును తనిఖీ చేశారు. డైరెక్టరు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ గూడూరులోని పింగాణి పరిశ్రమను విస్తరింపజేయుటకుగా షుమారు 10లక్షల రూపాయల ప్రణాళిక మంజూరై యున్నదనియు, ఇప్పటికే "టన్నల్ కిలన్" అను బట్టీ నిర్మాణం జరుగుతున్నదనీ వెలిబుచ్చారు. 1956–57 సంవత్సరమునకుగా ఫ్యాక్టరీకి షుమారు 82 వేల రూపాయల ఆదాయము వచ్చినట్లు చెప్పారు. పశ్చిమగోదావరిజిల్లా జంగారెడ్డిగూడెంలో దొరకు "గ్రాఫైట్"తో గూడూరు సిరామిక్ ఇన్ స్టిట్యూటులో పెనిసిళ్లకు పనికివచ్చు సీసపుకడ్డీలను తాయారుచేయు పరిశీలన జరుగుచున్నదనియు అది సఫలంకాగానే పెనిసిళ్ల ఉత్పత్తిని ఒక చిన్న పరిశ్రమగా అభివృద్ధికి తేవచ్చునని చెప్పారు. గోగినేనిపురం శ్రీకృష్ణా మైనింగు కంపెనీవారి ఆహ్వానంపై డైరెక్టరు, తన బృందంతో ప్రపంచఖ్యాతి గడించిన "మైకా" మైనును చూచుటకు వెళ్లారు. అచ్చట శ్రీ సురేంద్రనాథ్, ప్రసాదరావు గారలు వీరిని సత్కరించి షుమారు 300 అడుగుల లోతువరకు గనిలోనికి తీసుకొనిపోయి నూతనంగా అమర్చబడిన నవీన సాధనాలన్నింటిని చూపించారు.

* * *

స్టేషను కుళాయిలలో బురదనీరు

గూడూరు స్టేషనులోని మంచినీటి కుళాయిలకుగాని, బండ్ల ఇంజనులకుగాని నీటి సరఫరా చేయుటకుగా ప్లాటుఫారంమీద ఒక హైలెవెల్ ట్యాంకి వున్నది. ఈ ట్యాంకికి పంబలేరునుండి నీటిని తెచ్చుటకుగా రైల్వేవారి ప్రత్యేక పంపుఇంజనువున్నది. ఇదిగాక షుమారు ఏడెనిమిది సంవత్సరాల క్రితం అయిదులక్షల రూపాయల వ్యయంతో నీటిని శుభ్రింగా వడగట్టుటకుగా ఈ ట్యాంకికి ప్రక్కనే ఒక "మెకానికల్ రాపిడ్ ఫిల్టరు"ను కూడా అమర్చారు. అయినప్పటికి వేసవికాలంలోఅయితే స్టేషనుకుళాయిలలో సరిగా నీళ్లురావు. వర్షాకాలం పంబలేరులో కొత్తనీళ్ళువస్తే, స్టేషను కుళాయిలలో అట్లాగే బురదనీళ్ళు గంజిలాగా వస్తావుంటవి. స్టేషను హోటళ్లలో భోజనాలు ఆహారపదార్థాలు, కాఫీ, టీ, వగైరాలన్నీ కూడా ఈబురదనీళ్ళతోనే తయారుచేయాలి. కొన్ని వేలనుండి ప్రయాణీకులకు ఇవే మంచినీళ్ళు. విచారిస్తే పై చెప్పినఫిల్టరు షుమారు 4 ఏండ్లనుండి పనిచేయుటలేదని, సరైన కారణం దీన్నినడుపగల నౌకరి దొరకలేదని తెలిసింది. వర్షాకాలం ప్రారంభమైనందున ఇకనుండైనా కుళాయిలలో వడగట్టిన మంచినీరు వచ్చేలాగున వెంటనే రైల్వేవారు చర్య తీసుకొని ఫిల్టరు పనిచేసేట్లు చూడాలె లేని యెడల ఆ వారిలో గ్యాలికి ప్రజలు గురికాగలరు.

పల్లెలు

బుచ్చి జమ - ఖర్చు

దొడ్ల లక్ష్మీనరసారెడ్డి బోర్డుహైస్కూలు బీదవిద్యార్థినిధి 1956–57 ఆయవ్యయాలను, కోశాధికారి శ్రీ మేనకూరు వరదారెడ్డిగారు క్రింది విధంగా తెల్పుతున్నారు.

జమ మొత్తం:– రూ 3293 లు

వివరం: ప్రారంభనిల్వ రూ2121-13-0లు; చేపల ఫండునుండి శ్రీ యిప్పగుంట వెంకటకృష్ణారెడ్డిగారివల్ల రూ 900 లు; శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు రూ. 100 లు; వడ్డీ రూ 61–2–0 లు; మేనకూరు సోదరులు రూ 60 లు; శ్రీ ఏనుగ నరసారెడ్డి రూ 30 లు; శ్రీ శేలూరు సుబ్బరామరెడ్డిగారు రూ 20 లు.

ఖర్చు రూ 1519–14–0 లు:

వివరం:– లాంగ్ టరమ్‌లో యిచ్చిన స్కాలర్ షిప్పులు రూ 1192 లు; షార్టు టరమ్‌లో యిచ్చిన స్కాలర్ షిప్పులు రూ 327-14-0 లు.

నిల్వ రూ 1773 లు;

ఈ నిధినుండి 1956 – 57 లో 106 మంది సహాయము పొందగా, అందులో 81 మంది పరిక్షలలో కృతార్థులైరి.

* * *

పాతకవపూరు ప్రారంభోత్సవం

దరిశి శేషమాంబ బోర్డు హైస్కూలు నూత్న భవన ప్రారంభోత్సవం, 15 తేది, హైస్కూలుకు 5 వేలు విరాళ మొసగిన శ్రీ దరిశి జానకిరామయ్యగారిచే జరుప బడింది. స్కూలు హెడ్మాస్టరు, వి. అప్పనాచార్యులు ప్రభృతులు స్కూలు అభివృద్ధినిగూర్చి, స్వాతంత్ర్య దినోత్సవమునుగూర్చి వుపన్యసించిరి. శ్రీ జానకిరామయ్యగారి వదాన్యతను కొనియాడిరి.

స్కూలు భవననిర్మాణానికి విరాళాల ద్వారా 10 వేల రూపాయలు సేకరింప బడగా, ప్రభుత్వం 10 వేలు యిచ్చింది.

—కె. లక్ష్మీనారాయణ

* * *

మర్రిపాడు విద్యాకేంద్రము

ఉదయగిరి తాలూకా మర్రిపాడులో, జాతీయవిస్తరణ సేవాకేంద్రంవారి ఆధ్వర్యమున వయోజన విద్యాకేంద్రం ప్రారంభించబడింది. గ్రామ సేవకుడు శ్రీ యం. వి. రమణయ్యగారు విద్య - దాని అవసరమునుగూర్చి వుపన్యసించారు. నరసింహారావు వందనము లర్పించారు. —సి. వి. యస్. రావు

* * *

చెనూ్నరు ఉత్సవం

బోర్డు హైస్కూలు ఆధ్వర్యమున 15 తేది స్వాతంత్ర్యదినోత్సవం వైభవంగా జరుపబడింది. హెడ్మాస్టరు శ్రీ ఒంగోలు సుబ్రహ్మణ్యంగారు పతాకావిష్కరణ చేసిరి, దేశభక్తిని పెంపొందించుకోవలసిందిగా వుపన్యసించిరి. పిల్లలకు మిఠాయి పంచబడెను.

—సి. వి.

* * *

వెంకటగిరి చేనేత విజ్ఞప్తి

టవున్ ప్ర. సో. పార్టీ కార్యదర్శి శ్రీ భాషా గురవయ్యగారు యీ విజ్ఞప్తి చేస్తున్నారు.

"మనరాష్ట్రంలోని ముఖ్యమైన చేనేత సహకారసంఘాల్లో వెంకటగిరి ఒకటి. కాని యిక్కడ 5 వేలు మగ్గాలుంటే, సహకార సంఘంలో ఇంతవరకు వాట్లువందల మగ్గములకే ప్రవేశంకలిగింది. ప్రస్తుతం నూలు ధరలు పెరగడం, గుడ్డ విరుదల తగ్గడం మూలాన మాస్టర్ వీవర్లు తమ వ్యాపారాన్ని కట్టిపెట్టడంతో చేనేత పారిశ్రామికులు నిరుద్యోగంతో బాధపడడం జరుగుతున్నది. సహకార సంఘంలోనైనా సభ్యులుగాచేరే కాలం గడుపుదామంటే, షేరుధనం రూ 26-4-0 లు చెల్లించలేక అవస్థపడుతున్నారు. కావున సెస్సు నిధినుండైనా సహకార సంఘాల్లో చేరే అవకాశం కల్పించవలసిందిగా రిజిస్ట్రారు గారికి విజ్ఞప్తి చేస్తున్నాము."

• • •

కె. వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ప్రజాసోషలిస్టుపార్టీ సమావేశంలో ధరలు అందుబాటులోకి వచ్చునంతవరకు, చౌకడిపోలద్వారా ఆహారధాన్యాలు అమ్మించవలసిందిగా కోరుతూ తీర్మానించబడింది.

—సి. వి.

పటాస్కర్ నివేదిక

ఆంధ్ర—మద్రాసు సరిహద్దు సర్దుబాట్లకు సంబంధించి పటాస్కర్ సూచనలు యిప్పుడిప్పుడు కొద్దికొద్దిగా తెలుస్తున్నది.

తిరుత్తని తాలూకాలోని 320 చదరపు మైళ్ళ విస్తీర్ణంగల ప్రాంతం—తిరుత్తని పట్టణంతోగూడా – మద్రాసులో చేరాలని పటాస్కర్ సూచించారట. దీనిప్రకారం తిరుత్తని నియోజకవర్గ శాసనసభ్యుడు పి. గోపాలరెడ్డిగారి గ్రామం మద్రాసు రాష్ట్రంలో చేరవలసి వుంటుంది.

హోసూరు, కాపనిపల్లి ఫిర్కాలు ఆంధ్రరాష్ట్రానికి ఆనుకొని లేవుకాబట్టి, అవి మూడు భాషల ప్రాంతాలుకాబట్టి, వాటిని ఆంధ్రలో చేర్చడానికిలేదని పటాస్కర్ సిఫారసు చేశారట.

పొన్నేరి, తిరువళ్ళూరు తాలూకాలలో దాదాపు 180 గ్రామాలు ఆంధ్రలో చేర్చవలసినట్లు వారు సూచించారట. కొత్తగా నిర్మాణమైన అరణియార్ ప్రాజెక్టు, 12 తమిళగ్రామాలుగూడా దీనిప్రకారం ఆంధ్రలో చేరవలసివుంటుంది.

పొన్నేరి, తిరువళ్ళూరు గ్రామాలు పోగొట్టుకోడానికి వంగల్పట్టువారు అంగీకరించడంలేదు. దీనికి వ్యతిరేకంగా ఆందోళన ప్రారంభించారు. కొన్ని పద్ధతులకు, ఆచారాలకు అలవాటుపడిన ప్రజలను యిప్పుడు వేరుచేయడం సాంఘికంగా హానికరవిషయమంటుంది ఆజిల్లా శాసనసభ్యుల సమావేశ తీర్మానము. ఆంధ్రనుండి తీసి మద్రాసులో కలిపేనాటికి యీ సూత్రం వర్తించదు కాబోలు!

యిల్లు అమ్మబడును

నెల్లూరుటవున్ సంతపేట (యూనియన్ బీడి కంపెనీప్రక్కన) వార్డు నె 10 రు, డోర్ నె 185 రు. కొలాయి - బావి - ఎలక్ట్రిక్ దీపములు వగైరా వసతులు గలిగిన మిద్దె, పెంకు, కమెంటు రేకులు కట్టుబడి గలిగిన ఇల్లు విక్రయించబడును. కొనదలచినవారికి మంచి అవకాశము. వివరములకు:

— ఆర్. యస్. హనుమంతరావు, ([illegible])

మనదేశం
(3-వ పేజీ తరువాయి)

కాదు, క్లిష్టసమస్యల పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వ సహాయం, కేరళ ప్రభుత్వానికి వుండగలదని రాష్ట్రపతి హామీ యిచ్చారు. రాష్ట్రపతి ప్రకటన, కాంగ్రెసు వర్గాలలో కలవరం కలిగించింది. కరపటి విషయంలో రాష్ట్రపతిహామీ, కేంద్రప్రభుత్వ విధానానికనుగుణ్యంగా వుందికాని, మొదటి ఒకటి రెండు విషయాలతో ఢిల్లీప్రభుత్వం ఏకీభవిస్తున్నదా అనేది పరిశీలించవలసినవిషయం. కమ్యూనిస్టు పార్టీపట్ల అగ్రనాయకులు గౌరవభావం కలిగించడం సముచితంగాలేదు. ఇటీవలనే, కాంగ్రెసు కార్యదర్శి శ్రీమన్నారాయణ కేరళను సందర్శించి, అక్కడి ఆరాజకీయ పరిస్థితులనుగురించి గావించిన నివేదిక, రాష్ట్రపతిచేసిన మెచ్చుకోలు పరస్పర విరుద్ధంగా వున్నవి. కేరళ పరిశోధన తదితమ్మా భారతావనికి గొప్ప గుణపాఠం కావాలనడం, కమ్యూనిజం వ్యాప్తికి దోహదమిచ్చినట్లవుతుంది కాబట్టి, ముమ్ముందైనా బాధ్యతగల నాయకులు, కేరళనుగురించి జాగ్రత్తగా ఆలోచించి ప్రకటనలు చేయడం మంచిది.

• • •

విదేశీమారకం కొరత

విదేశీ వ్యాపారంలో వచ్చేలోటును సరిచేసుకోవడానికి, విదేశీ మారకం నిల్వలు బాగా వుపయోగపడతాయి. కాని ప్రస్తుతం మనదేశపు విదేశీమారకం పరిస్థితి ఆందోళనకరంగావుంటున్నది. అర్థికశాఖ గ్రాంటుల పద్దులపై, లోక్ సభలోచర్చలకు సమాధానమిస్తూ, ఆర్థికమంత్రివిదేశీమారకంలో నేటిదుస్థితికి పార్లమెంటుదే బాధ్యత అనడం సమంజసంగాలేదు. రెండవ పంచవర్ష ప్రణాళికను పార్లమెంటు మొత్తం మీద ఆమోదించియుండవచ్చు. కాని ప్రభుత్వంకదా, ప్రణాళిక వివరాలను రూపొందించినది. అలాంటప్పుడు బాధ్యత ప్రభుత్వానిదే కాకుండా, పార్లమెంటుదెట్లా అవుతుంది? తమ అంచనాలు, తప్పుదారి తొక్కినందుకు, తప్పులను ప్రభుత్వం అంగీకరించి, ముమ్ముందైనా ఊబిలోకి దిగకుండా గుణపాఠం నేర్చుకోవడం బాగుంటుంది. రెండవ ప్రణాళిక అంచనాల ప్రకారం దాదాపు రు. 900 కోట్ల మేర విదేశీమారకంలో తరుగు ఏర్పడగలదంటున్నారు. 1956—57 ఆర్థిక సంవత్సరంలో రు. 783 కోట్లు దిగుమతులుండగలవని వేసుకున్న అంచనా, అనేక కారణాలవల్ల, ప్రైవేటు వ్యక్తులవల్లగాని, ప్రభుత్వంద్వారాగాని, రు. 1076 కోట్లకు పెరిగింది. కాని ఎగుమతులుమాత్రం, ప్రణాళిక అంచనా రు. 573 కోట్లనుండి రు. 637 కోట్లవరకే హెచ్చినవి. రు. 210 కోట్లు వుంటుందనుకున్న వ్యాపారంలోటు, రు. 449 కోట్లకు హెచ్చింది. పేమెంట్సు నిల్వలలోటు రు. 148 కోట్లనుండి రు. 292 కోట్లకు పెరిగింది. ప్రణాళికాకాలం ఐదేండ్లలో రు. 200 కోట్లు స్టర్లింగు నిల్వలు వాడుకోవాలనుకుంటే, 15 నెలలలోనే రు. 350 కోట్లు స్టర్లింగునిల్వలను విత్డ్రా చేసుకోవలసివచ్చింది. జరిగిపోయిందానికి విచారించి లాభంలేదు. ముమ్ముందు జాగ్రత్తపడడం అత్యంతావశ్యకం. మన ఎగుమతులను రు. 600 కోట్లకు తగ్గకుండాచూస్తూ, దిగుమతులను సమన్వయం చేసుకుంటే, విదేశీమారకం కొరత గురించి అంతగా ఆందోళనచెందవలసినవసరంలేదు.

• • •

రెండవప్రణాళికలో కత్తిరింపు

నిరుద్యోగులకు వృత్తికల్పన చూపిస్తామనే ఆశతో దాదాపు రు 6000 కోట్ల మేరవచ్చే ఐదేండ్లలో అంటే రెండవప్రణాళిక కాలంలో వివిధ ప్రాజెక్టులమీద ఖర్చుపెట్టాలని అంచనావేశారు. ఇది బృహత్తరమైన కార్యక్రమమే కాని, అందుకు తగిన ఆర్థికవనరులను రూపొందించడంలోనే భారత ప్రభుత్వాధినేతలు పప్పులో కాలువేశారు. ప్రణాళికానిర్వహణకు, స్వదేశంలో ఆర్థికవనరుల సేకరణకంటే విదేశీ సహాయంమీదనే ఆధారపడ్డారు. ఏదో ఒక రూపంలో ఏటా రు.160 కోట్లు విదేశీసహాయం లభించగలదని అంచనా వేసుకున్నారు. కాని పరిస్థితులు తల్లక్రిందైనవి. ఇప్పుడు ప్రణాళికలో కత్తిరింపు అవసరమంటున్నారు. అందుకు మన విదేశాంగ విధానం కొంత కారణమనక తప్పదు. ఆ విషయం ఇప్పుడిప్పుడే మన పాలకులు గుర్తిస్తున్నారు. మొన్న తిరువనంతపురంలో ఒక సభలో మాట్లాడుతూ, మనకు శత్రువులు పెద్దగా లేకపోయినా, మిత్రులు మాత్రంలేరని రక్షణశాఖామంత్రి శ్రీ కృష్ణమీనన్ గారే అంగీకరించారు. మనకు అంతర్జాతీయ ద్రవ్యనిధినుండి రు. 100 కోట్ల లోపుగానే అప్పు లభించింది. కాని ఆశించిన ప్రకారం అమెరికా తదితర పశ్చిమ దేశాలనుండి ఆర్థికసహాయం లభించలేదు. రెండవ ప్రణాళిక ప్రారంభమైన మొదటి సంవత్సరంలోనే విదేశీ సహాయం చాల కొద్దిగా మాత్రమే లభించింది. మిగిలిన నాలుగేండ్లలో మాత్రం విదేశీసహాయం లభిస్తుందనే హామీలేదు. కావున విదేశీ సహాయం ఖచ్చితంగా ఎంత లభిస్తుందో అంచనా వేసుకొని, వాస్తవిక పరిస్థితుల కనుగుణ్యంగా మన దిగుమతుల కార్యక్రమాన్ని, అభివృద్ధి పథకాల కార్యక్రమాన్ని రూపొందించుకోవలసి వుంది. ఒకవేళ ప్రణాళికలో కత్తిరింపు అవసరమైతే వెనుకాడకూడదు. కాని ప్రణాళికలో 'సారం' పోకుండా మాత్రం చూడవలసివుంది. ఇంటా బయటా జరుగుచున్న ప్రభుత్వ వ్యయంలో దుబారా లేకుండా చూస్తే, దేశం ఆర్థిక దుస్థితి పాలపడవలసిన అవసరంలేదు.

• • •

విద్యావిధానంలో రష్యాఅనుకరణ

మనదేశంలో విద్యావిధానాన్ని సంస్కరించే వుద్దేశ్యంతో, సోవియట్ రష్యా విద్యావిధానాన్ని పరిశీలించి వచ్చేందుకు కేంద్రమంత్రి శ్రీ హుమాయూన్ కబీరు నాయకత్వాన భారత విద్యావేత్తలజట్టు రష్యావెళ్లి వచ్చి సమర్పించిన నివేదిక ప్రకటించబడింది. ఈ రిపోర్టు కేవలం విద్యావిషయక పరిశీలకమైనదేకాని, మనకు ఆచరణయోగ్యంమాత్రం కాదు. రష్యాలో విద్యకు (ముఖ్యంగా సాంకేతిక విద్యకు) రు. 2500/- కోట్లు ఖర్చువుతున్నది. నిర్బంధవిద్య అక్కడ ఏడేళ్లనుండి పదేండ్లవరకు కొనసాగుతున్నది. ఇట్టిది భారతదేశంలో ప్రస్తుత పరిస్థితులలో అమలు చేయడం దుస్సాధ్యం. రష్యాలో విద్యావిధానం జాతీయదృష్టితో కొనసాగింపబడుతున్నది. కాని ప్రాంతీయ దురభిమానంతో సతమతమవుతున్న భారతదేశంలో రష్యాలోవలె విద్యగరపడం వీలుపడని విషయం. హిందీకంటే భారతదేశంలో ద్రావిడభాషలు (తెలుగు, కన్నడం, అరవం, మళయాళం) చాలా అభివృద్ధి చెందివున్నవి. కావున యిక్కడ ఇంగ్లీషుకుబదులు, అంతా హిందీలోనే విద్యాబోధన గరపడం చాల కష్టమైనపని. రష్యాలో దేశావసరాలను దృష్టిలోపెట్టుకొని విద్యగరపబడుతుండగా, మనదేశంలో "సూటు, బూటు - పెద్దమనుష్యుల" ను తయారుచేస్తున్నాము. మనదేశంలో ఉన్నత విద్యను యూనివర్శిటీలు యజమాయిషీ చేస్తుంటే, రష్యాలో పాలకవర్గమే ఆపని చేస్తున్నది. సైన్సు బోధనవిషయంలో మాత్రం మనం రష్యాను కొంతవరకు అనుకరించవచ్చునేమో కాని సామర్థ్యంపేరుతో, నియంతృత్వాధికార సమాజపు తీరుతెన్నులను అనుకరించడం మాత్రం ఆత్మహత్యా సదృశం కాగలదు.

• • •

ఖర్చులపై పన్ను

పార్లమెంటు సెలక్టుకమిటీ ఖర్చుల పన్ను బిల్లులో కొన్ని మార్పులను సూచించింది; వీటిని పార్లమెంటు కాంగ్రెసుపార్టీ ఆమోదించింది కూడ. పన్నువర్తించే ఆదాయం 36,000 రూపాయలకు తగ్గించబడింది. సంపదపన్ను మీద చెలరేగిన ప్రాతికూల్యం, ఖర్చుల పన్ను విషయంలో లేకపోవడం గమనార్హం. లాభాలమీద, సంపదమీద పన్ను విధించడం న్యాయమే కాని, ఖర్చులపై పన్ను విధించడం సమంజసంగా వుండదు. ఖర్చుపన్ను ససేమిరా రెండు సంవత్సరాల తర్వాతనే ప్రారంభమౌతుంది కాబట్టి ప్రణాళికా నిర్వహణకు దీనివల్ల ఎక్కువ ధనం రాకపోవచ్చును. నెలకు మూడు వేల రూపాయలు ఆదాయం వున్న వారుకూడ ఖర్చుపన్నును చెల్లించవలసి రావడంతో, ఎక్కువ ఆర్జించాలనే ఆసక్తి నశించి, సంపాదనను పరిమితం చేసుకోవలసి వస్తుంది కాబట్టి, లాభాలమీద, సంపదమీద వచ్చే ప్రభుత్వ ఆదాయం కొంత తగ్గే ప్రమాదం లేకపోలేదు. వ్యక్తి రూపకంగా కాకుండా, సంఘ శ్రేయస్సు కుద్దేశించి యిచ్చే దానాలనైనా, ఖర్చులపన్ను బిల్లు పరిధినుండి మినహాయించడం గురించి పార్లమెంటు ఆలోచించడం అవసరం.

—

ఉలవపాడు హైస్కూలు
(3వ పేజీ తరువాత)

మయమైన కంఠాశ్రెత్తి కమ్మంగ, కారంగ, హాయిగ, తీయగ ప్రార్థించారు. పాఠశాల ప్రధానాచార్యులు న్యూలు, భవన నిర్మాణాదిక కార్యక్రమ నివేదిక చదివి వినిపించారు. స్వాగత పద్యములు సమర్పించబడినవి. స్థానిక గ్రామపాలక సంఘంవారు, హైస్కూలు ఉపాధ్యాయ బృందము మెమోరాండములు సమర్పించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ముచ్చటిస్తూ పాఠశాలలు, ప్రసూతివైద్యాలయాలు పల్లెటూళ్ళకు అత్యవసరమన్నారు. ప్రభుత్వ సహాయానికి తోడు, సామాన్యప్రజల సహకారము, భాగ్యవంతుల సంపత్తి కలిసి పనిచేసినప్పుడే సమస్తప్రజలకు సుఖశాంతులు, దేశంలో సుభిక్షం ఏర్పడగలవన్నారు. ఆహారసమస్య, విద్యుచ్ఛక్తిలోటు మున్నగు విషయాలను ప్రస్తావించారు. విశాలాంధ్ర కొనితెచ్చుకున్న నేరమంటూ, తెలంగాణా జిల్లాలలోని ప్రజాక్షేమాన్నిగూడా మనం గుర్తించవలసిన ఆవశ్యకత ఏర్పడిందని, తెలుగుజిల్లాలకన్న అన్నివిధాల తెలంగాణా వెనుకబడియున్న కారణంతో ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఆంధ్రప్రభుత్వం తన దృష్టిని కేంద్రీకరించవలసి వస్తున్నదని శ్రీ సంజీవరెడ్డిగారన్నారు.

రాష్ట్రకాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు మాట్లాడుతూ స్కూలు విషయంలో శ్రీ వెంకటకృష్ణారెడ్డిగారు చూపిన ఔదార్యం పెద్దదిగాదన్నారు. విద్య, విత్తము వివేకముగల శ్రీ వెంకటకృష్ణారెడ్డిగారు ఆంధ్రదేశమంతటా యీలాంటి వున్నత విద్యాలయాలు వందలకొద్దీ నెలకొల్పినప్పుడే యభినందనీయులన్నారు. నెల్లూరులో ఏదో యొక వృత్తి విద్యాలయం స్థాపిస్తే సార్థకత వుండగలదన్నారు. విద్యార్థుల విషయం ప్రస్తావించి, "ఏ ఏ విద్యార్థి భావి ఎలా వుండగలదో ఎవరుచెప్పగలరు? రాయలసీమ శ్రీ సంజీవరెడ్డి ముఖ్యమంత్రి అవుతాడని మన మనుకొన్నామా? ఆయనమనుకున్నాడా? సంజీవరెడ్డిగారికి చదువుచెప్పిన గురువు కావలసభ్యుడు గానే వుంటూ, చదువుకున్న శిష్యుడు ముఖ్యమంత్రిగా తయారైనాడు చూడారా?" అనేసరికి సభ పక్కుననవ్వింది.

వెంకటకృష్ణారెడ్డిగారి వందనములతో సభ ముగిసింది. నాయకుల గౌరవార్థం వెంకటకృష్ణారెడ్డిగారు తియ్యని తేనీటివిందు చేశారు.

—మా. వి.

రాజోలు డి॥ ము॥ కోర్టులో

అసలు ఇలాకా ఓ. పి. నెం. 51/1957 రు.
దాసంటి మహాలక్ష్మమ్మగారు—పిటిషనరు.
వాద్రేవు దేవకీనందన —రెస్పాండెంటు.
ఈ నెంబరులో పిటిషనరు పక్షాన సర్టిఫికెట్ ఇప్పించమని పిటిషను దాఖలు చేసినది. నకలు ఆక్షేపణలున్నయెడల 3—9—57 లేదిన పై కోర్టువారియెదుట హాజరై తెల్పుకోవలెను.
—వాద్రేవు పాపయ్యపంతులు, పి॥ ప్లీడరు.

మైనింగు రిజిస్టర్లు
* * * *
1956 మైనింగు రూల్సు ననుసరించి గనులలో నిర్వహించవలసిన రిజిస్టర్లు A నుండి J వరకు సెట్లుగాను, విడిగాను మావద్ద దొరకును. రాయల్టీ రిజిస్టర్లుగూడా వున్నవి.
మైకాగనులకు కావలసిన ఏ రిజిస్టరైనా ఆర్డరిచ్చిన సత్వరంచేసిఇవ్వగలము.
జమీన్ రైతుప్రెస్
నెల్లూరు.

పక్షవాతానికి
PARALYSIS CURE (Regd.)
(Trade Mark No. 154754)
మా మందు అమోఘంగా పనిచేస్తుంది. ఆ వ్యాధి నుండి మిమ్ముల విముక్తి చేస్తుంది. దిగులుపడవలదు. వారంమందు 8—12—0
డాక్టరు బొమ్మా జితేంద్ర
నెల్లూరు

కుష్ఠు - బొల్లి
సర్వమేహ పొడలకు
గ్యారంటీ చికిత్స
రెడ్డి&కో
శ్రీ కృష్ణాశ్రమం - (స్థాపితం 1920)
హెడ్ ఆఫీసు: గోపాలపురం తూర్పుగోదావరిజిల్లా
బ్రాంచి: కాపువీధి. నెల్లూరు.

జనవాణి

ఈ శీర్షికక్రింద వివిధ సమస్యలనుగూర్చి పాఠకులు చర్చించవచ్చు. తమ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెలిబుచ్చవచ్చు. వ్యక్తిగత దూషణలకుమాత్రం యిది వేదికకాదు —సం. జ. రై.

సోమశిల ప్రాజెక్టు: శ్రీ రామచంద్రారెడ్డి

సోమశిల ప్రాజెక్టును గురించి 16-8-57 తేదీగల జమీన్ రైతు జనవాణి క్రింద వెన్నెలకంటి రాఘవయ్యగారు వ్రాసిన దీర్ఘ వ్యాసమును చదివితిని. ఆ వ్యాసములో కొన్ని ముఖ్యాంశములను యదార్థమునకు భిన్నముగా చెప్పిన కారణముచేత నేను యీ వ్యాసమును మీకు పంపవలసిన అవసరము యేర్పడినది. 'మాజీ పార్లమెంటు సభ్యులు' బెజవాడ రామచంద్రారెడ్డిగారు లేదా వంగల్లు కోదండరామిరెడ్డి గారై యుండవలెను. అది రామచంద్రారెడ్డిగారికే అన్వయించవలెనని రాఘవయ్యగారు ఉద్దేశించిన యెడల యీ ప్రాజెక్టును గురించి వారి అభిప్రాయములను తెలిసికొని తెలుపుట అవసరమైనది. రామచంద్రారెడ్డిగారు యెప్పుడుగాని కృష్ణపెన్నా ప్రాజెక్టుకు వ్యతిరేకులుగా వుండినది లేదు. 1952 ఫిబ్రవరి మాసములో జరిగిన నెల్లూరు జిల్లా రైతుసభలో రాయబార వర్గమును నియమించి ఒక మెమోరాండమును తయారు చేయవలసినదిగా రామచంద్రారెడ్డిగారు అడుగబడియుండిరి. అప్పుడు రామచంద్రారెడ్డిగారు ఒక మెమోరాండమును తయారు చేసి రాయబారవర్గమునకు నివేదించి వారి ఆమోదమును పొంది సదరు మెమోరాండమును 23-2-52 తేదీన ఖోస్లాకమిటీవారికి గూడూరులో యిచ్చిరి. ఈ మెమోరాండమును యిచ్చుటకు యేర్పడిన రాయబారవర్గములో కాంగ్రెసువారు గైరుహాజరుకాగా తక్కాలమునకు అందుబాటులోనుండిన మంగళగిరి నానాదాసు యం. పి., స్వర్ణ వేమయ్య ఎం. ఎల్. ఏ. గార్లను వెంటబెట్టుకొని గూడూరులో సదరు మెమోరాండమును సమర్పించిరి. ఆ మెమోరాండములోని ముఖ్యవిషయము లేమనగా కృష్ణపెన్నారు ప్రాజెక్టువల్ల లాభపడని పొదిలి, దర్శి, కనిగిరి, ఉదయగిరి మున్నగు తాలూకాలకు నందికొండ ప్రాజెక్టు ఉపయోగపడును గనుక సదరు నందికొండ ప్రాజెక్టును వ్యతిరేకించలేము. ఎక్కడ డాములు కట్టినను కట్టకపోయినను సోమశిల వద్ద డాము కట్టవలసిన అవసరము నెల్లూరుజిల్లాకు యెక్కువగా కలదనియును అందుకని సోమశిలడాము తప్పక నిర్మాణము చేయవలసి యున్నదనియును తెల్పిరి. అందువలన రామచంద్రారెడ్డిగారికిగాని వారి నమర్థించివచ్చిన వారికిగాని సోమశిలడామును వ్యతిరేకతలేదని తేలుచున్నది. కాని 23-2-52 తేదికి పూర్వమే శ్రీ తిక్కవరపు రామిరెడ్డి, ఏ. సి. సుబ్బారెడ్డి వగైరాలను వెంటబెట్టుకొని, వెన్నెలకంటి రాఘవయ్యగారు ప్రత్యేకముగా తయారుచేసిన మెమోరాండమును మద్రాసులో ఖోస్లాకమిటీవారికి సమర్పించి వచ్చిరి. ఆ మెమోరాండములో లోయరు కృష్ణాప్రాజెక్టు అను నందికొండ ప్రాజెక్టుకు ప్రాధాన్యము యివ్వవలసినదనీ, మదరాసుకు మంచినీటివసతి యివ్వవచ్చుననీ, కృష్ణాపెన్నారు ప్రాజెక్టు రాపూరు, వెంకటగిరి, ఆత్మకూరు తాలూకాలకు తాత్కాలికముగా ఉపయోగపడదనీ; నందికొండ ప్రాజెక్టువల్ల 4 సంవత్సరముల లోపలనే సదరు తాలూకాలకు ఉపయోగపడుననిన్నీ; దర్శి, పొదిలి కనిగిరి తాలూకాలకుకూడా దానివలననే కృష్ణపెన్నారు ప్రాజెక్టుకంటె యెక్కువ ఉపయోగముండుననీ, కృష్ణపెన్నారు ప్రాజెక్టు కంటె నందికొండ ప్రాజెక్టు త్వరలో పూర్తికావచ్చుననీ, సోమశిలవద్ద యే పక్షములోగాని డాము అవసరములేదనీ, బ్యారేజిమాత్రమే చాలుననీ, మొత్తముమీద నందికొండ ప్రాజెక్టువల్ల ఉదయగిరితాలూకా తప్ప తక్కిన జిల్లా యావత్తుకు లాభకరమని వివరించియున్నారు. దీనినిబట్టి నందికొండ ప్రాజెక్టు సోమశిల ప్రాజెక్టులను గురించిన అభిప్రాయములు రాఘవయ్యగారికి రామచంద్రారెడ్డిగారికి యెట్లెట్లుంటున్నది విశదపడుచున్నది.

సోమశిల ప్రాజెక్టు క్రింద మన్నేరు కిందలంకొని స్వర్ణముఖి నదివరకు పది లక్షల యకరములు పారుదల కావచ్చుననీ, నందికొండ ప్రాజెక్టు పూర్తి అయినప్పటికిన్నీ పెన్నకు దక్షిణభాగములో సాగుబడి వీలుకాదనీ, అందువల్ల పెన్నకు దక్షిణముందు తాలూకాలకు అనగా రాపూరు, ఆత్మకూరు, వెంకటగిరి, గూడూరు తాలూకాలకు నాయుడుపేట వరకు ఉపయోగపడగల సోమశిల ప్రాజెక్టు అవసరమని 1955 లో గవర్నరు త్రివేదిగారికి సోమశిలవద్ద రామచంద్రారెడ్డిగారు సమర్పించిన మెమోరాండములో వున్న సంగతి రాఘవయ్యగారికికూడా తెలిసియుండవచ్చును. అయితే ఆంధ్రప్రభుత్వముయొక్కగాని, ఆంధ్ర అసెంబ్లీలోగాని యుండే నెల్లూరుజిల్లా శాసనసభ్యుల యొక్కగాని ఆందోళనము, అపేక్ష, ఒత్తిడి లేని కారణముచేత ఆంధ్రములో వుండే అనేక జిల్లాలకుపయోగపడే నాగార్జున సాగర్ ప్రాజెక్టు, తుంగభద్ర యెగువకాలువ ప్రాజెక్టు, వంశధార ప్రాజెక్టులకు ప్రాధాన్యమిచ్చి వానిని మాత్రమే సంపాదించుకోగలిగినది ఆంధ్రప్రభుత్వము. 10 కోట్లకు మించిన యే క్రొత్త స్కీమునుగాని ఆమోదించుటకు ద్రవ్యవసతి లేదనిన్నీ ఆంధ్రమునకు అప్పటికే యెక్కువగా యిచ్చినామని తలచినది కేంద్ర ప్రభుత్వము. అందువల్ల రూపమైనా ఏర్పడితే తర్వాత అభివృద్ధి చేసుకోవచ్చునని Modified స్కీముగా సోమశిల ప్రాజెక్టునుగురించి రామచంద్రారెడ్డిగారు ప్రయత్నించిన విషయములో రహస్యముగాని ఆత్మ లాభముగాని లేదన్నమాట సర్వత్ర తెలిసిన విషయమే. ఈ Modified స్కీము ప్రకారమైనప్పటికిన్నీ నెల్లూరు, సంగం అనకట్టలవలన పారుదల అయ్యే 1,29,000 ఎకరములకు, పెన్నకు దక్షిణపు కాల్వక్రింద 3,68,000 ఎకరములకు, కావలి కనుపూరు కాల్వలక్రింద దాదాపు 2,00,000 ఎకరాలకు వీలుపడునట్లు ఏర్పాటైనది. ఇందులో ప్రస్తుతపు నెల్లూరు కోవూరు డెల్టాలకే యీ Modified స్కీము ఉపయోగపడును అని చెప్పుటలో పొరపాటున్నదని అనుకోవలె తప్పదు. ప్రస్తుతము స్కీము ప్రకారము ఫౌండేషన్సుమీద 116 అడుగుల డాముమాత్రమే అనుకున్నప్పటికిన్నీ అంతకంటె ఎక్కువ యెత్తుగా ఉత్తరోత్తరా కట్టుటకు కూడా ఫౌండేషన్సులో బలమున్నదను విషయము యిటీవలనే అందరికీ తెలిసినది.

కాబట్టి అపోహలకుగాని, తాలూకాల మధ్య విద్వేషములకుగాని ఆధారములేదనిన్నీ, యదార్థవివరము లివనిన్నీ నేను తెలుసుకొని యీ వ్యాసమును వ్రాయుచున్నానే గాని అపోహలకు అవకాశమివ్వ రాఘవయ్యగారి వ్యాసమునకు జవాబివ్వవలయుననే యుద్దేశముతో వ్రాసియుండలేదు.

బుచ్చిరెడ్డిపాలెం, 21-8-59 —వెన్నెలకంటి ఆంజనేయులు

కాలేజి మేగజైను

వి. ఆర్. కాలేజివారు ఇప్పటికైనా ఒక మేగజైను ప్రచురించడం సంతోషించదగిన విషయం. ఈ ప్రథమ ప్రయత్నం ఎంతో గొప్పగా వుంటుందని ఆశించాము. కాని మేగజైనురూపం చూచినతర్వాత ఆశాభంగం కలిగింది.

మొదటి సంచిక కాలేజి చరిత్రలో, దాని అభివృద్ధికి దోహదంచేసిన పెద్దల ఫోటోలతో అందంగా, ఆకర్షణీయంగా, విషయ ప్రపూర్ణంగా వుంటుందని ప్రతిఒక్కరూ ఆశిస్తారు. కాలేజి భవనచిత్రాలను వేర్వేరు కోణాలనుంచి, సినిమా బొమ్మలవలె ప్రచురించారు. ఇన్ని ప్రచురించవలసిన అవసరం ఏమున్నదో? కవర్ పేజిమీద వేసినఫోటోనే, తిరిగా మొదటిపేజీలో వేయడం ఎందుకు? రిటైరవుతున్న ప్రిన్సిపాలు, అధ్యాపకుల ఫోటోలుగాని, పనిచేసి విరమించుకున్న ముఖ్యుల చిత్రాలుగాని వేయవలసిన అవసరంలేదా?

మేగజైను ముఖ్యోద్దేశ్యము విద్యార్థులలో రచనయందు అభిరుచి కలిగించి, వారికి ప్రోత్సాహాన్నివ్వడం. కాని యీ మేగజైనులో ప్రకటించబడిన పదిహేను వ్యాసములలో, 13 అధ్యాపకులు వ్రాసినవి. ఒక్కొకరు రెండేసికూడా వ్రాశారు. విద్యార్థులకు చాల కొద్ది అవకాశంమాత్రం యివ్వబడినది.

మేగజైనుకు ఒక్కొక విద్యార్థి వద్ద రూ. 1-8-0 లు చందాలు తీశారు. అంటే దాదాపు మూడువేల రూపాయలు చందాలు తీశారన్నమాట. కావున కాలేజీ యూనియన్ వారు ముమ్ముందైనా మేగజైను విషయంలో శ్రద్ధతీసుకొని, విద్యార్థుల రచనలకు ప్రాధాన్యముండునట్లు చూడగోరుచున్నాను. ప్రిన్సిపాలుగారుకూడా విద్యార్థులకు న్యాయం జరుగునట్లు చూడవలసిందిగా ప్రార్థన.

నెల్లూరు —ఒకవిద్యార్థి.

పంచాంగం

నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

పుబ్బకార్తె

అగస్టు 30 తేదీ శుక్రవారం రాత్రి పుబ్బ కార్తె ప్రవేశం. వృష్టియోగము కలదు.

మహాలయ పక్షములు

సెప్టెంబరు 9 తేదీ మొదలు 23 తేదీవరకు మహాలయపక్షములు. పితృదేవతల దినములు.

ముహూర్తములు

సెప్టెంబరు 5, 6 తేదీలు ముహూర్తదినములు.

ఆగస్టుతిథి

31. శని సప్తమి రా. 3-4 గం॥వరకు

సెప్టెంబరు తిథులు

1. ఆది	అష్టమి	రా. 2-12	గం॥వరకు
2. సోమ	నవమి	రా. 1-50	,,
3. మంగళ	దశమి	రా. 2-0	,,
4. బుధ	ఏకాదశి	రా. 2-34	,,
5. గురు	ద్వాదశి	రా. 3-30	,,
6. శుక్ర	త్రయోదశి	తె. 5-12	,,

స్త్రీల ఆరోగ్యమునకు
పండిత డి. గోపాలాచార్యులవారి
అరుణ
గర్భాశయ రోగనివారిణి



స్త్రీల ఋతుదోషములను పోగొట్టి సత్సంతానమును కలుగజేయును.
ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్
త్యాగరాయనగర్,... మద్రాసు 17

జామీను అప్పుపత్రాలు
* * *
సహకార సంఘాలు వుపయోగించే జామీను అప్పుపత్రాలు మావద్ద దొరకును.
* * *
సహకార సంఘాలకు కావలసిన రిజిస్టర్లుగాని - ఫారములుగాని - చెక్కు బుక్కులుగాని చేసి యివ్వగలము.
జమీన్ రైతు ప్రెస్,
నెల్లూరు

పసిరికలు -
- కామెర్లు
భయపడ పనిలేదు
*
డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకుల పేట — నెల్లూరు.

సంతృప్తిని - సౌందర్యాన్ని
రెంటినీ ఇవ్వగలరు



గుండాల వెంకటసుబ్బారెడ్డి అండ్ సన్సు
నగల వర్తకులు
చిన్నబజారు — నెల్లూరు

నపుంసక తైలం
అంగసంభములు బలహీనతలు, చిన్న ... దాక్టరు రత్నం సన్సు (R. K.) ... హైదరాబాదు

జాతీయ విస్తరణ కేంద్రాలవల్ల ప్రజలకెంతవరకు ఉపయోగం

— కేటాయింపులో సగంమొత్తం ఉద్యోగులకు సరిపోతున్నది —

శ్రీ వంగల్లు కోదండరామరెడ్డి
ఎం. ఎల్. ఏ.

జాతీయవిస్తరణ కేంద్రాలద్వారా ప్రజలకు ఎంతో ఉపకారం జరుగుతుందో ఇప్పుడు మనకు మంత్రిగారు వెలువిచ్చారు. ఈయొక్క ఉపకారములలో ఏవిధమైన మార్పులు చేస్తే ప్రజలకు ఇంకా ఎక్కువ ఉపకారం చేయడానికి వీలవుతుందో, దానిని యోచించడం మన యొక్క ధర్మము. వాయ మనకు యిచ్చిన కొలల పరికారం జాతీయవిస్తరణ కేంద్రాలకు 3 సంవత్సరాలలోపల 4 లక్షల రూపాయలు అలాట్ మెంటు ఇచ్చి ఉన్నారు. ఈ 4 లక్షల రూపాయలు 3 సంవత్సరాలలో ఏ ఏ పద్దులకిందఎంత ఖర్చు అయేదికూడా విపులంగా మనకు మాన్యుయల్ లో వున్నది. ఇందులో పరిపాలనకు విపరీతమైన ఖర్చు అని మనకు విపులంగా తెలుస్తూనే ఉన్నది. 2 లక్షలరూపాయలు ఉద్యోగులకు, వాళ్ళ పిల్లందికి, గృహనిర్మాణాలు మొదలైనవాటికి ఖర్చుపెడుతున్నదంటే — 4 లక్షల రూపాయలలో ప్రజలకుఉపకరించేది ఎంతో ప్రభుత్వం వారు గమనించవలసి యున్నది. పైగా దీనిలో బుణాలక్రింద భూముల అభివృద్ధి అని 60, 70 వేల రూపాయలు ఖర్చుపెడుతున్నారు. పరిజలకు రివిన్యూ డిపార్టుమెంటువారు తక్కావిరుణాల క్రింద యింకా ఇతరత్రా కూడా ఇస్తూవున్నారు. దానిలోనుంచి తీసి దీనికి పెట్టవలసిన అవసరంలేదు. ఇటువంటి విషయాలలో వ్యయం తగ్గించేమార్గం ఏమిటో పరిశుత్వ దృష్టికి తీసుకరావడం, పరిశుత్వం మాయొక్క వినూత్నలను అంగీకరించి వాటిని సద్దుబాటుచేయడం ముఖ్యమైనవిషయం.

పోపల్ ఎడ్యుకేషనల్ ఆర్గనైజర్లు (స్త్రీ, పురుషులు) ఇద్దరు ఉన్నారు. వారేమి చేస్తున్నారోది కూడా ఒకతడవ ప్రభుత్వదృష్టికి తీసుకరావలసియున్నది. ఇందులో స్త్రీ అర్గనైజరు గ్రామాలలో ఉండి, వారు చేసేపని ఏమిటో తెలియడంలేదు. జాతీయ విస్తరణ కేంద్రంలో నేను ఒక సభ్యుణ్ణిగా ఉంటున్నాను. ఆచ్చట గ్రామాలలో లేనిపోని గలభాలు తప్ప ఈయొక్కపనిని నిర్వహిస్తున్నట్లు నాకేమి కనపడలేదు. పాకశేని పాయ్యేయుని వారికి విధించి ఉన్నారు. పాకశేని పాయ్యలంటే యేమిటో మాకు అర్థం కావడంలేదు గ్రామాలలో యొక్క పెద్దకుటుంబాలు, భాగ్యవంతులు ఉంటున్నారు. మిగిలినవాళ్ళు చిన్నరైతులు గుడిసెలలో ఉంటున్నారు. వాళ్లకు ఈపాగలేని పాయ్యలుపెట్టి ఏమి చేయడానికో అర్థం కావడంలేదు. భాగ్యవంతుల ఇండ్లలో వారు పెట్టుకోవడానికి శక్తిఉన్నది. వారు ఎట్లాగు పెట్టుకుంటారు. ఖ్లాకులలో ఉండేటటువంటి ప్రజలకు ప్రభుత్వం ఈవిధంగా చేస్తూఉంటే, వ్యయంలో యే విధమైన కోతచేయ కూడదని విమర్శించడం అవసరంగా కనపడుతున్నది.

గ్రామసేవకులు (విలేజి లెవల్ వర్కర్లు)ను గురించి మన మంత్రిగారు విపులంగా వెలువిచ్చారు. వారు కేవలం జాతీయ సంపద అని అనుకుంటే వారికి ఇంకో విధంగా తీరం ఇచ్చి వారికి ఉద్యోగాలు కల్పించవచ్చు. ప్రజలలోని నిరుద్యోగసమస్య నిర్మూలన చేయాలని మన ప్రధానమంత్రిగారు కూడా చెప్పుకున్నారు. దానిని మనం ఆచరణలో పెట్టడం అవసరం. కాని వార్షిక ఇచ్చే 4 లక్షలలో 3 వంతులు ఉద్యోగాలకుఇచ్చి కొరమ 3 వంతు ఈ కార్యక్రమాలకు ఏర్పాటుచేయడం ఆ వేది కొంచెము శోచనీయంగా వుంటుంది. దానిని గురించి పరిశుత్వం యోచించవలసిందని కోరుతున్నాను.

గ్రామసేవకులు గ్రామాలలో ఏమి చేస్తున్నారో వాళ్ళు చేసే కార్యక్రమం ఏమిటి? వాళ్ళుచేసే పని ఏమిటి? ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు వారిమీద ఏమి తనిఖీచేస్తున్నారు? ఈ విషయాలను మంత్రిగారు మనకు తెచ్చుకోవాలి. వాకు తెలిసినంతవరకు గ్రామాలలో లేని పార్టీలు ఎక్కువచేస్తున్నారు. విశ్వేశ్వరరావు చెప్పినట్లు వారు కేవలం పెద్దరైతులకు అనుకూలంగా ఉంటారు. చిన్న రైతులకు ఏమిలేదనేమాటచాలపాపాటు. చిన్నరైతుల దగ్గరకే చొరవగావుండి పెద్దరైతులకు ఏదైనా ఇబ్బంది కల్గగచేయడం అవసరం అని వార్లు యోచిస్తున్నారు. పెద్దవాళ్లకు అనుకూలంగావుండి చిన్నవాళ్లకు చెడ్డచేయడంలేదు. వాళ్లుచేసే కార్యక్రమంఏమిటో ఎవరూగుర్తించడంలేదు. మేము ఎరువుగుంటలు పెట్టాము, అనిపెట్టాము, ఇనిపెట్టాము అనిచెపుతారు. ఎరువుగుంటలు వాళ్లుకాకుండే ఇంకెవరు పెట్టే వాళ్లులేరా? ఇదివరకు వ్యవసాయశాఖవారు చేస్తూనేవున్నారు. గ్రామసేవకులకు. అది భారతప్రభుత్వగ్రాంటు అయివప్పటికి దానిని మార్పుచేసి వారిని ఇంకేవిధంగా ఉపయోగించడం అవసరమో అవిధంగాచేస్తే బాగుంటుందని నేను ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

గ్రామాలలో జాతీయ విస్తరణ కేంద్రాల క్రింద ఇరిగేషన్ చాలఅవసరం అని మంత్రిగారు వెలువిచ్చారు. ఈకేంద్రాలలో అధికోత్పత్తిక్రింద వ్యవసాయం చాల అభివృద్ధి పొందిందన్నారు. అది చాల సంతోషించవలసిన విషయమే. కాని కేవలం ఈకేంద్రాలవల్లనే అభివృద్ధి అయిందనుకోంటున్నారేమో అది చాల పొరపాటు. ఇటీవల రైతులలో ఒక విధమైన ఉత్సాహం కలిగింది. ఫలితానికి తగిన వెలలు రావడంవల్ల ఎక్కువ అభివృద్ధి అవుతున్నది. ఆ అభివృద్ధికి తోడు జాతీయ విస్తరణ కేంద్రాలద్వారా ఇంకో విధంగా అభివృద్ధిచేస్తే బాగుంటుందో మనం యోచించవలసి ఉన్నది. రైతులకు సాధారణంగా ఎడ్లువులు, దున్నుకోనుటకు ట్రాక్టర్లు యెక్కువగా కావలసి వుంటాయి. ముఖ్యంగా ప్రతికేంద్రానికి ఒక ట్రాక్టరును పరిపూరా చేయడం చాల అవసరం. దానికి ఎక్కువ ఖర్చుకాదు. 30 వేల రూపాయలతో ఒక ట్రాక్టరు వస్తుంది. కేంద్రానికి ఒక ట్రాక్టరు, 2, 3 కేంద్రాలకు కలిపి ఒక బుల్డోజరు యిస్తే రైతులకు చాల ఉపయోగకరంగా వుంటుందని నేను ప్రభుత్వానికి సలహాయిస్తున్నాను. జాతీయ విస్తరణ కేంద్రాలలో స్థానికాభివృద్ధి కార్యాలు తీసుకోకూడదని ప్రభుత్వ ఆదేశం ఉన్నట్లు తెలుస్తున్నది. కాని దానికి ప్రత్యేకానుమతి తీసుకోండం, కార్యక్రమాలు జరిపించవలసి వుంటుంది. జాతీయ విస్తరణ కేంద్రం అయినప్పటికి, ఆ కేంద్రం కావలసినవి అన్నిటిని సమానంగా చూసి అన్ని విధనుల సహాయపడడం అవసరమని వాయొక్క మనవి.

బ్లాక్ ప్లానింగ్ కమిటీలువున్నాయి. ప్లానింగ్ కమిటీల నిర్వహణ ఏమిటో, బ్లాక్ కమిటీల నిర్వహణ ఏమిటో మాకు తెలియడం లేదు. ప్లానింగ్ కమిటీలను పూర్తిగా రద్దు చేయాలనే ఉద్దేశ్యమ ఎవరికిలేదు. జిల్లా ప్లానింగ్ కమిటీలం వుండవలసిందే. అవి చేయవలసిన పనులు ఏవో నిర్వహించడం అవసరం. జిల్లా ప్లానింగు కమిటీఖాతే ఎవో తీర్మానాలని 3 కాగితాలు ఇచ్చేస్తారు. జిల్లా ప్లానింగుకు సంబంధించినంతవరకు ఎన్నో కార్యక్రమాలువున్నాయి. కాని దానికి సంబంధించిన తీర్మానం ఒకటీవుండదు. అన్ని తీర్మానాలు మాపైయొక్కగారు చేర్చడం 3 గంటలు కూర్చోవడం కావడం ఈ విధంగా జరుగుతోంది. జిల్లా ప్లానింగు కమిటీలలో వార్షియొక్క ఆధికారం ఎంతవరకువుండాలో అదికూడా నిర్ణయించడం అవసరం.

జాతీయ విస్తరణ కేంద్రాలలో బ్లాక్ డెవలెప్ మెంటుకమిటీలకుగల అధికారాలుఏమిటి? వాళ్ళు ఊరికే మీటింగులుజరావడం, ఖర్చుపోవడమేనా? లేక వారుచేసే తీర్మానాలు అమలు జరుగుతున్నవా? లేదా? అని ప్రభుత్వం పరిశీలించవలసి వున్నది. ప్రతి చిన్నవిషయం జిల్లా ప్లానింగు ఆఫీసరు దగ్గరనుంచి, బ్లాక్ డెవలెప్ మెంటు ఆఫీసరు దగ్గరనుంచి జిల్లాకలెక్టరుదగ్గరకు పోవడం, అక్కడనుంచి ప్రభుత్వానికి వస్తేకాని ఆర్డరులు ప్యాస్ కావడంలేదు. దానికి 6 మాసాలకాలం పడుతుంది. జిల్లా ప్లానింగు ఆఫీసరు డిప్టీకలెక్టరు వగోదాతో బాధ్యతగల ఆఫీసరుగా జిల్లాలో ఉండేటప్పుడు వికేంద్రీకరణం చేసే అధికారం ఆయనకు ఎందుకు ఇవ్వకూడదో ప్రభుత్వం యోచించవలసిఉన్నది. ప్రతి విషయము కలెక్టరుకు పోవడం, కలెక్టరుదగ్గరనుంచి ప్రభుత్వానికి పోవడం అంటే యెంతకాలం పడుతోందో చూడండి.

జిల్లా ప్లానింగు ఆఫీసరులకు బ్లాకులకు సంబంధించినంతవరకూ సర్వాధికారాలు ఇవ్వడం అవసరమని నేను సూచిస్తున్నాను. గ్రామసేవకులను బలిలీ చేయాలన్నాకూడా కలెక్టరు సిఫారసుచేయాలి. ఇటువంటి చిన్న విషయాలలో జిల్లా ప్లానింగు అధికారులకు పూర్తి అధికారాలు ఇవ్వాలి. అప్పీలుచేసుకొనే అధికారాలు కలెక్టరుచేతిలో ఉన్నా ఫరవాలేదు. ప్రభుత్వంవారుకూడా ఇంకొన్నిఅధికారాలు పెట్టుకోవచ్చు. కాని చిన్నవిషయాలలోనైనా జిల్లా ప్లానింగు అధికారులకు అధికారాలివ్వడం మంచిదని మనవిచేస్తూ నేను శెలవు తీసుకుంటున్నాను.

(29—7—57 తేది ఆంధ్ర శాసనసభలో శ్రీ కోదండరామరెడ్డిగారి ఉపన్యాస పాఠమే పై వ్యాసం.)

పటాస్కర్ మధ్యవర్తిత్వం

(2 వేజీకాదవ)

పైన "తీవ్రవాద" వార్త వెలువడ్డ తర్వాతనే రాష్ట్ర ప్రభుత్వానికి కాని కేంద్ర ప్రభుత్వానికి కాని ఏవిధంగాను వ్యాఖ్యానించాము. ఆంధ్ర పరిషత్ కాంగ్రెస్ పంథానూడా ఇంతటి ముఖ్యమైన సమస్యను కేవలం ప్రభుత్వ మంత్రులకే వదిలివేసి తమకేమీ పట్టనట్టుగా, ఇది అసలు ఒక సమస్యే కానట్టుగా మూకీభావం వహించడం ఏ రాజ్యతే యుతమైన పంథాను అంతర్వ్యంకాని వీరం.

★

మన విద్యామంత్రి శ్రీ బులుసు ప్రభాకర పట్టాభిరామారావుగారికి ఎంతమంది గురువులో తెలియదు. ఏ ప్రముఖమైన వ్యక్తికైనా పద్నాలుగు లేక గురువులుంటారు. శ్రీ రాజగోపాలాచారి ఆయన గురువు (మొదటి పాఠశాల పట్టాభిరామారావుగారిని మంత్రిచేసింది మనకే.) వ్యక్తిని బట్టుంది రామలింగారెడ్డిగారు ఈయన గురువు (ఆయన కాలంలోనే ఈయన ఆంధ్రోద్యమంలో పరమత్తు సెనెటులో ప్రవేశించారు). కళా వెంకటరావుగారు, డాక్టర్ గోవిందరాజులు నాయుడుగారుకూడా ఈయన గురువులే. పట్టాభిరామారావుగారికి ఎంతమంది ఎవరెవరు గురువులైతే మనకేమిగాని ఈయన చెల్లించే గురుదక్షిణలు ప్రజలు భరింపవలసివస్తున్నందున కాస్త ఆలోచించవలసివస్తుంది. ఉదాహరణకు ప్రస్తుతం తిరుపతి విశ్వకళాపరిషత్తు ఉపాధ్యక్షులనే తీసుకోండి. ఏదెనిమిది మాసాల క్రితమే ఈయనను తెలుగు గోవిందరాజులు గారి కాలపరిమితి ఐపోతున్నది. ఇంతలో ఉస్మానియా విశ్వకళాపరిషత్తు ఉపాధ్యక్ష పదవి కాళీఅయింది. దానికి ఎన్నికలుండవు, నియామకమే కాబట్టిన్ని, గోవిందరాజులు గారిని తిరుపతి విశ్వకళాపరిషత్తుకు ఎన్నికల ద్వారా గెలిపించి మళ్లీ ఉపాధ్యక్షుడుచేయడం దాదాపు అసాధ్యమే కాబట్టిన్ని, యిక్కడ నియమిద్దామనుకున్నారు. ఈ విషయ మెట్లాగో బయటపడింది. "మా తెలంగాణాకు ఇంత అన్యాయం చేస్తారా" అని కొందరు గర్జించెట్టేపరికి లాభంలేదని అనిర్ణయాన్ని అప్పటికి వాయిదావేసి డాక్టరు దొరస్వామిగారిని శాశ్వతిక ఉపాధ్యక్షుడుగా ఉస్మానియాలో వ్యవహరించమన్నారు. కానుకాను డాక్టర్ గోవిందరాజులుగారిని ఉస్మానియాకు తెచ్చే ఆలోచనకే విరమించుకోవలసివచ్చింది.

డాక్టర్ డి. యస్. రెడ్డిగారికి, తిరుపతి ఈ విశ్వకళా పరిషత్తు ఉపాధ్యక్షుడుగా ఎన్నిక కావడానికి గల స్పష్టమైన అవకాశాల సంగతి అందరికీ తెలిసిందే. ఆయనచేత పోటీ విరమింప చేసేటప్పటికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తలప్రాణం తోకకువచ్చింది. చివరకి విజయాన్ని సాధించిన ఘనత డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారికే దక్కింది. డి.యస్. రెడ్డిగారు ఇతర్లమాట నమ్మ నన్నారట. ఇవ్వడు వాగ్దానం ఇచ్చి తరువాత మరిస్తే తనకు ఉభయ ప్రభుత్వం తప్పదన్నారట. ఉస్మానియాకు ఉపాధ్యక్షుడుగా ఆయన్ను నియమింపజేసే బాధ్యత తమదనీ, అందుకు ముఖ్యమంత్రిగారినుంచి మాట తీసుకున్నానని, ఇది జరగక పోయినట్లయితే తన పదవికి రాజీనామాఇస్తానని ఆర్థిక మంత్రిగారు డి. యస్. రెడ్డిగారికి హామీ యిచ్చినమీదటనే తిరుపతి విశ్వకళా పరిషత్తు పోటీనుంచి శ్రీ డి. యస్. రెడ్డి విరమించుకున్నారట. డాక్టర్ గోవిందరాజులు గారికి అభ్యంతరం చెప్పిన "తెలంగాణావాయి" డాక్టర్ డి. యస్. రెడ్డిని పరిస్తారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాధికారియై ఉంటుంది. (26—8—57)

— మా హైదరాబాద్ విలేకరి.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press 170, Thipparaluvari St Nellore